17వ వసంతంలోకి

# సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

మంగళవారం | 12 మార్చి 2024 | పేజీలు 15




## కియా కార్లతో అనంతకు

# ప్రపంచస్థాయి గుర్తింపు

- అనంతలో యువత కీలకం
- ఆలయాలకు నిలయం అనంత జిల్లా
- అనంత ఆదరిస్తే గుండెలకు హత్తుకుంటుంది
- కన్నెర్ర చేస్తే పాతాళానికి తొక్కేస్తుంది
- తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



కియా కార్ల కంపెనీ ద్వారా ప్రపంచంలో ఎక్కడ కనిపించిన దాని గుర్తింపు అనంతరం జిల్లాకు వచ్చే విధంగా తీర్చిదిద్దిన ఘనత తెలుగుదేశం పార్టీది అని జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ తెలియజేశారు.

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అనంతపురం అర్బన్, తాడపత్రి నియోజకవర్గాలలో సోమవారం శంఖారావం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అనంతపూర్ యూత్ పవర్ అదిరింది అని తెలిపారు. వీరభద్ర ఆలయం, ప్రశాంతి ఆలయం, చెన్నకేశవస్వామి ఆలయం ఉన్న పుణ్యభూమి ఈ అనంతపురం జిల్లా అని కొనియాడారు. దేశంలోఎక్కడ కియా కారు కనిపించినా గుర్తుకువచ్చేదన్నారు. వైట్ కాలర్ నేరస్థుడు జగన్. స్టాన్ ఫోర్డ్ యూనివర్సిటీలో కూడా జగన్ కేసులపై కేసు స్టడీ ఉంది. ఇలాంటి వారిని ఎలా ఎన్నుకుంటున్నారో అనే చర్చలు కూడా విదేశాల్లో నడుస్తున్నాయన్నారు.

మిగతా 03 ▸▸



## రైతు భరోసా క్లినిక్‌లు, సచివాలయం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొనుపుల పాడు పుప్పాల భోగాల కట్ట వివిధ గ్రామాల్లో సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వివిధ సచివాలయాల ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే ఉందని ప్రజల క్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఏదేమైనా రైతు భరోసా కేంద్రాలు వంటివి ప్రజలకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటిలో కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరు జగన్ ప్రభుత్వంలో లబ్ధి పొందుతున్నారన్నారు. రైతు భరోసా ఐతే ఏమి అమ్మ ఒడి, విద్యాదీవెన, ఒంటరి మహిళ విదేశీ చదువులు తో పాటు మరెన్నో పథకాలు వల్ల ప్రజలు లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు లబ్ధి పొందిన వారు మరోసారి జగన్మోహన్ రెడ్డిని గెలిపించడం జరిగితే మరిన్ని పథకాలు ప్రజల దరిచేరుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, మండల సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, బోగాల కట్ట బ్రహ్మానందరెడ్డి, రాజు రామ్మోహనం, డిప్పుల్ శంకర్, ఒగేటి శ్రీరంగ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని — మీకు సేవ చేసే భాగ్యం కల్పించండి

# మరోసారి గెలిపించండి



ఇంటింటా ప్రచారంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్

### ఇంటింటా ప్రచార కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్

**కదిరి, మేజర్ న్యూస్ :** జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో కులం, మతం, పార్టీ అన్న తేడా లేకుండా అర్హులైతే చాలు ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించారని, సంక్షేమ విప్లవం కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మరోసారి అండగా నిలవాలని కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కదిరి పట్టణంలోని 27 వార్డులో వార్డు కౌన్సిలర్ గౌతమ ఓంప్రకాశ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వార్డు ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఎన్నికల బరిలో నిలవడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైతే నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధికి, సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు. కదిరి నియోజకవర్గంలో జిల్లాలో వెనుకబడి ఉందని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి తీసుకొస్తానని, కదిరికి పరిశ్రమలు తీసుకురావడానికి శ్రమిస్తానని, మీ సంక్షేమం కోసం ఉత్సాహంతో పనిచేస్తానన్నారు. తన లక్ష్యం ఒక్కటే మీ అభివృద్ధికి పాటు పడుతానని, అందుకోసం నాయకుడిగా కాకుండా ప్రజా ప్రతినిధిగా ఉంటే మరింతగా కృషి చేయడానికి వీలుంటుందన్నారు. ఇంటింటికి వెళ్తున్న బి.ఎస్. మక్బూల్ అహ్మద్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని వైసీపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులురెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిమి జిలాన్, వైస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు సాదత్ అలీఖాన్, పరికి సాధిక్, ఫర్హానా ఫయాజ్, పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో

# భద్రత కట్టుదిట్టం

### జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

### అక్రమాలను అరికట్టేందుకు సహకరించాలి...

### జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అంతర్రాష్ట్ర సరిహద్దు గ్రామాలలో జరుగుతున్న కార్యక్రమాలను పర్యవేక్షించి అక్రమాలను అరికట్టేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అంతర్ రాష్ట్ర జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలను కోరారు.సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ ద్వారా జిల్లా కలెక్టర్,ఎస్పీలు కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు, చిక్బల్లాపూర్, చిత్ర దుర్గ ప్రాంతాలకు సంబంధించిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సెబ్ అడిషనల్ ఎస్పీ నాగభూషణం, డిఎస్పి సుబ్రహ్మణ్యం, డి ఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డి ఓ భాగ్య రేఖ, పలువురు ఎక్సైజ్, రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు జిల్లా నైసర్గిక స్వరూపం, ఎన్నికల నిర్వహణ కేంద్రాల వివరాలు, కర్ణాటక ఆంధ్ర సరిహద్దు మ్యాపింగ్ అంశాలు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా జిల్లాల ఉన్నతాధికారులకు

మిగతా 03 ▸▸

# అనంతలో విషాదం

### భర్త మరణాన్ని జీర్ణించుకోలేక గుండెపోటుతో భార్య మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో ఆదివారం రాత్రి అనంతలక్ష్మి కళాశాల మాజీ ప్రిన్సిపాల్ హత్య ఉదంతంతో ఒక్కసారిగా అనంతపురం నగరం ఉలిక్కిపడింది. హత్య జరిగిన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన సతీమణి శోభా(56) గుండెపోటుతో మృతి చెందిన విషాద సంఘటన కలకలం రేపింది. దీంతో అనంతపురం నగరం మొత్తం విషాదంలో మునిగి తేలింది. మూర్తి రావు ఒకలే ను ఆయన మేనల్లుడు ఆదిత్య కత్తితో పొడిచి హత్య చేసిన సంఘటన మరువకముందే ఆయన సతీమణి శోభారాణి గుండెపోటుతో మృతి చెందింది. దీంతో నగరంలో విషాదఛాయలు అలుముకు న్నాయి. భర్త మరణాన్ని జీర్ణించుకోలేని ఆమె గుండెపోటుతో మృతి చెందడంతో ప్రతి ఒక్కరిని ఆ విషాద ఘటన కలిచివేసింది. వారి కుటుంబానికి జరిగిన అన్యాయంపై ప్రతి ఒక్కరూ హృదయ విదరకంగా ప్రతి ఒక్కరిని కన్నీటి పర్యంతం చేసింది.

## ఉరవకొండ నుంచి బళ్ళారి వరకు బస్సు సర్వీసులు నడపాలని వినతి



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండలము పొల్లూరు గ్రామంలో కొలువైన శ్రీ సుంకులమ్మ పార్వతీ దేవి రథోత్సవము ఈ నెల 14వ తేదిన నిర్వహించబడునని, ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాలనుండి ప్రజలు, భక్తాదులు హాజరు అవుతారు, కనుక వారి సౌకర్యార్థం ఉరవకొండ నుండి బళ్ళారి వరకు వయా ఉండబండ, పాల్తూరు, పోవలిగి మీదుగా బస్సులు నడపాలని మాలింగప్ప ఉప సర్పంచ్ పి సుంకన్న, రామకృష్ణ, శ్రీనివాసులు, బసవరాజు లు కలిసి సోమవారం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు సదరు రథోత్సవము కొరకు సరుకులు కొనుగోలుకై బళ్ళారి మరియు ఉరవకొండ పట్టణాలకు ఈ వారము అంతా ప్రయనిస్తూనే ఉంటారు. కావున ఈ యొక్క భక్తుల మరియు గ్రామ ప్రజల సౌకర్యార్థం ఉరవకొండ నుండి ఉండబండ, పాల్తూరు, హవళిగి మీదుగా బళ్ళారి వరకు బస్సు సర్వీసు నడపాలని కోరుతున్నామన్నారు. తమరు వెంటనే స్పందించి నేటి నుంచే బస్సు సర్వీసులు నడపాలని వారు కోరారు.

## ఆదిగానిపల్లిలో గడ్డివామి దగ్ధం

### సుమారు రూ.50వేలు నష్టం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని ఆదిగాని పల్లి గ్రామంలో సోమవారం ప్రమాదవశాస్తూ అగ్నికి ఆహుతి అయి గడ్డివాము దగ్ధమైంది. ఆదిగానపల్లికి చెందిన కే మల్లయ్య కుమారుడు చిన్న కెంచనకు తన దొడ్డిలో వేసుకున్న గడ్డివాముకు ప్రమాదవశాస్తూ అగ్గి అంటుకొని కాలి బూడిదయింది. స్థానికులు గమనించి రాయదుర్గం ఫైర్ ఇన్స్పెక్టర్ ఆదిశేషయ్యకు తెలపగా సంఘటన స్థలానికి వచ్చేలోపే గడ్డివాము ఖాళీ బూడిదైంది. ఈ గడ్డి వాము సుమారు 50వేల రూపాయలు ఉంటుందని స్థానికులు తెలిపారు. ఈ గడ్డివాము దగ్గర ఎక్కడా విద్యుత్ తీగలు లేకపోవడం వలన ప్రమాదం ఎలా జరిగిందో తెలియటం లేదు. ప్రమాదవశాస్తూ జరిగిందా లేక ఎవరైనా కావాలనే బీడీలు కాల్చివేశారు. అర్థం కావడం లేదనీ స్థానికులు వాపోయారు. పశువుల కోసం దాచుకున్న గడ్డి తమ కళ్ళ ముందే బూడిదై కాలిపోవడంతో రైతు చిన్న చెంచన్న కన్నీరు మున్నీరయ్యాడు.

## గర్భవతులకు పౌష్టికాహారం తప్పనిసరి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉండడం కోసం గర్భవతులు పోషక విలువలతో కూడిన స్థానికంగా లభించే తాజా ఆకుకూరలు, కూరగాయలు ఆహారంగా తీసుకోవాలని డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భవతులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. హాజరైన 33 మంది గర్భవతులకు రక్తహీనత నివారణ కు తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సరైన పోషక విలువలతో కూడిన భోజనాన్ని ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. సిహెచ్ ఓ నాగ రంగయ్య, ఆరోగ్య విద్యా బోధకులు ఎస్ ఎండి షఫీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఇంటి వద్ద కాన్పులు అంత సురక్షితం కాదని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు. లింగ వివక్ష సరియైన విధానం కాదని, ఆడ, మగ ఇద్దరు సమానం అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం, బ్రూణ హత్యలకు పాల్పడడం నేరమని, అలాంటి వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు సునీత, జై నతుల్నిసా, ఫార్మసిస్ట్ మంగమ్మ, సి హెచ్ ఓ లు భవాని, నాగ సురేఖ, రూప, ఏఎన్ఎం లు లలిత, పద్మావతి, చాముండేశ్వరి, సలీమా, ఎల్ టి రాణి ఎస్త ర్, సి ఓ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా ర్యాలీ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని మస్తాన్‌పేట -1



అంగన్‌వాడి కేంద్రం నందు పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా సూపర్ వైజర్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గర్భిణీలు, బాలింతలు, వార్డు సభ్యులందరికి మినుములు, రాగులు, మిల్లెట్స్ వల్ల కలిగే లాభాలను, పోషకాలను వివరించారు. ఈ నెల 9వ తేది నుండి 23వ తేది వరకు ఈ కార్యక్రమంను గుత్తి ప్రాజెక్టు సిడిపిఓ ఎన్ ఢిల్లీశ్వరి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడబ్ల్యుడబ్ల్యు నాగమణి, ఆయా, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల కోసం పోరాడుతున్న శాంతి రాణికి ఉత్తమ సేవా రత్న పురస్కారం

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణానికి చెందిన, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర అధ్యక్షురాలు అయినటువంటి గుండ్లపల్లి శాంతి రాణి కి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆమె చేస్తున్న సేవలు, మహిళల అభ్యున్నతకు, అనునిత్యం ప్రజా సేవ చేయటాన్ని గమనించి, శాంతి రాణి చేస్తున్న సోషల్ సర్వీస్ గుర్తించిన ఇండియన్ ఆర్ట్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వారు, విజయవాడ బెంజ్ సర్కిల్ పొదంగుల వాసవ్య మహిళా మండలి జరిగిన సమావేశంలో శాంతి రాణి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిఐజి రాజకుమారి, మరియు అయ్యంకి సురేష్ బాబు, వాసవ్య మహిళా మండల చైర్మన్ కీర్తి చేతుల మీదుగా



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఉత్తమ సేవారత్న పురస్కారాన్ని శాంతిరాణి కి అందజేశారు. ఈ సందర్భంగా శాంతిరాణి మాట్లాడుతూ నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో, ఇంతకు రెట్టింపుగా పనిచేస్తానని, మరి ముఖ్యంగా నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు ప్రధానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆమె తెలియజేశారు.

## మద్దానేశ్వర స్వామికి వెండి కలశాన్ని అందించిన కొత్తపల్లి కుమ్మరి మధ్యాహ్నప్ప

**రూ.లక్ష16వేలు విలువ చేసే వెండి కలశాన్ని దేవాలయానికి అందజేత**



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** శ్రీమద్దయానేశ్వర స్వామి దేవాలయా నికి గుమ్మగట్ట మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మధ్యాహ్నప్ప వారి కుటుంబ సభ్యులు రూ.1,16,000లు విలువ చేసే కలశాన్ని దేవాలయానికి అందించారు. అనంతరం వారి కుటుంభ సమేతంగా వారి స్వగ్రామం నుండి భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామి రథోత్సవం సందర్భంగా రాతిదూలం లాగుడు పోటీలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** బొమ్మనహాల్ మండలం, ఎన్నే రంగనాథ స్వామి రథోత్సవం కార్యక్ర మం సంధ్బంగా జడ్పిటిసి లోకేష్ ఆధ్వర్యంలో రాతిదూలం లాగుడు పోటీలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెట్టు విశ్వనాథ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఉత్సాహపర చడానికి, అనంతపురం జిల్లా నుంచి కాక వైయస్సార్ కడప జిల్లా నుంచి కూడా ఈ పోటీలో పాల్గొనడానికి రైతులు బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామానికి రావడం శుభ పరిమాణమని తెలియజేశారు. ఈ రాతిదూలం లాగుడు పోటీలు లోకేష్ అన్న ఆధ్వర్యంలో గోవిందవాడ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు నిర్వహించడం చాలా ఆనందదాయకమని విశ్వనాథ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన రైతులకు మరియు ప్రజలకు లోకేష్ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. రాతిదూలం లాగుడు పోటీలో గెలుపొందిన రైతుల వివరాలు 1వ బహుమతి పసుపులేటి రమణయ్య 6140, అడుగులు, 30,000 రూపాయలు, గాజులపేట గ్రామం వేంపల్లి మండలం వైయస్సార్ కడప జిల్లా, 2వ బహుమతి చిన్న కుల్లాయప్ప 6002 అడుగులు, 25,000రూపాయలు చాబాల గ్రామం వజ్రకరూరు మండలం అనంతపురం జిల్లా, 3వ బహుమతి బసన్న 5500 అడుగులు, 20,000 రూపాయలు ఉద్దేహల్ గ్రామం బొమ్మనహాల్ మండలం అనంతపురం జిల్లా, 4వ బహుమతి మాధవరాజు 5259 అడుగులు,15,000 రూపాయలు పులికొండ గ్రామం పత్తికొండ మండలం కర్నూలు జిల్లా, 5వ బహుమతి వీరస్వామి 5125 అడుగులు,10,000 రూపాయలు లింగదాల్ గ్రామం బొమ్మనహాళ్ మండలం, అనంతపురం జిల్లా, 6వ గాది లింగేశ్వర 4710 అడుగులు, 5,000 రూపాయలు హవలిగి గ్రామం విడపనకల్లు మండలం అనంతపురం జిల్లా. రాతి దూలం లాగుడు పోటీలో గెలుపొందిన విజేతలకు రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ రెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లోకేష్, స్థానిక సర్పంచ్ నాగవేణి వన్నూరు స్వామి, మండల కెఐ కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, జడ్పిటిసి పద్మావతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ ఉషారాణి, మాజీ సర్పంచ్ గురురాజ్ గౌడ, రమేష్, ఎల్ ఉమరాజ్, ఎర్రగుంట కేశవరెడ్డి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, ఎంద్రకాయలు వన్నూరప్ప, వైస్ సర్పంచి తిప్పేస్వామి, కల్లుహొల సర్పంచ్ వీరన్న గౌడ, గోవిందవాడ గ్రామ స్థానిక వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి హై స్కూల్లో సరస్వతి దేవి పూజలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని స్థానిక జేసి దివాకర్ రెడ్డి కాలేజీలో సోమవారం సరస్వతి దేవి పూజలు నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలు రాబోతున్నాయని అందుకు విద్యార్థిని, విద్యార్థులు హైస్కూల్లోని సోమవారం భక్తిశ్రద్ధలతో స్కూల్ యాజమాన్యం రాచమల్ల శివారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరీక్షల్లో విద్యార్థులంతా ఎంతో ఉత్తీర్ణత సాధించాలని వారు సరస్వతీ దేవి మాతకు కోరుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శంఖారావంకు టిడిపి నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలో సోమవారం టిడిపి నాయకుడు నారా లోకేష్ తలపెట్టిన శంఖారావం కార్యక్రమానికి మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకులు భారీగా తరలి వెళ్లారు. జయహో అంటూ టిడిపి శ్రేణులు భారీ ఎత్తున కార్యకర్తలను వివిధ వాహనాల్లో తరలి వెళ్లారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసి కాలనీలలో నూతనంగా నిర్మించే దేవాలయలకు తి.తి.దే బోర్డు నుండి నిధులు మంజూరు : ఎమ్మెల్సి శివరామిరెడ్డి

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ, గుంతకల్లు నియోజక వర్గములలో నూతనంగా నిర్మించనున్న ఆరు దేవాలయలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ/తిరుమల తిరుపతి దేవాస్థానము బోర్డు ద్వారా ఒక్కో దేవాలయానికి పదిలక్షల రుపాయల చొప్పున అరభై లక్షల రుపాయలు మంజూరు చేశారని ఎమ్మెల్సీ వై. శివరామరెడ్డి తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవాస్థానము బోర్డు/దేవాదాయ ధర్మదాయశాఖ వారు గ్రామలలోని ఎస్సీ, ఎస్టీ, బిసి కాలనీలలో నిర్మించే దేవాలయలకు ఆర్థికసహాయము క్రింద ఒక్కో దేవాలయనికి పదిలక్షలు మంజూరు చేసే కార్యక్రమముద్వారా ఉరవకొండ నియోజక వర్గములోని వజ్రకరూరు మండలం తట్రకల్ గ్రామములోని సుంకులమ్మ దేవస్థానం, గంజికుంట గ్రామంలో మారెమ్మ దేవస్థానము, గూలపాల్యం గ్రామములోని రామాలయ దేవస్థానము, చాబాల గ్రామంలోని చాబాలమ్మ గ్రామదేవతాలయం, గుంతకల్ నియోజకవర్గంలోని పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో పెన్నబిలేసు స్వామి దేవాలయం అలాగే గుంతకల్ మండలం చింతలాంపల్లి గ్రామంలో సుంకులమ్మ దేవత ఆలయం నిర్మాణముల కొరకు ఆయా గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ వై. శివరామరెడ్డి గారిని సంప్రదించగా వాటిని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, మరియు తిరుమల తిరుపతి దేవాస్థానము బోర్డుకు సంప్రదించి ఆ దేవాలయల నిర్మాణానికి ఒక్కో దేవాలయనికి పదిలక్షలు చొప్పున మొత్తము ఆరభై లక్షల రుపాయలు మంజూరు చేయించారు. ఈ విషయాన్ని తెలుసుకొన్న ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలు పెద్దయెత్తున ఎమ్మెల్సీ వై.శివరామరెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సంధర్బంగా గౌరవ ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి గారు మాట్లాడుతూ నూతన దేవాలయల నిర్మాణానికి ఆర్థిక సహాయాన్ని అందించిన గౌరవ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా ఉరవకొండ నియోజక వర్గములో వివిధ గ్రామలలో యస్.సి, యస్.టి, బి.సి కాలనీలలో నూతనంగా మరో నాలుగు దేవాస్థానాల నిర్మాణముకొరకు ఆర్థికసహాయము అందించేందుకు కూడా దేవాదాయ ధర్మదాయ శాఖ ద్వారా తిరుమల తిరుపతి దేవాస్థానము బోర్డు వారికి ప్రతిపాదనలు పంపిచామని త్వరలోనే వాటికి కూడా నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నామని ఈ సందర్బంగా తెలియజేశారు.

# అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం

మొదటి పేజీ తరువాయి

వివరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల విధులను సమన్వయ సహకారాలతో నిర్వహించు కుందామని, కర్ణాటక సరిహద్దు జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలను కోరారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టంగా చేపట్టాల్సి ఉంటుందని సూచించారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు 100% ఓటింగ్ కు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలోని పలు మండలాలు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్నాయని, అందువల్ల ఆయా ప్రాంతాల ద్వారా మద్యం, నగదు ఆయుధాలు, మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా ద్వారా జిల్లాలో ప్రవేశించకుండా ఇరుప్రాంతాల అధికారులు పటిష్ట నిఘా చర్యలు చేపట్టాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. సత్యసాయి జిల్లా సరిహద్దుల్లో రహదారుల ద్వారా అక్రమ రాకపోకలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో సకాలంలో సమాచారం ఇచ్చి అలాంటి కార్యకలాపాలను నియంత్రించేందుకు సహకరించాలన్నారు. త్వరలోఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నదని అందువల్ల జిల్లాలోని చిలుమత్తూర్ ,కొడికొండ, తూముకుంట, ఆగలి,భైడిగిర, రామగిరి,ఎగువపల్లి తదితర ప్రాంతాలలో ఉన్న చెక్ పోస్ట్ లలో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ అంశంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని, నిరంతరంగా కమర్షియల్ టాక్స్, ఎక్సైజ్ తదితర శాఖలు కూడా పని చేస్తాయని తెలిపారు. ప్రత్యేకంగా ఇరు రాష్ట్రాల నుండి ప్రత్యేక నిఘా బృందాల ను ఏర్పాటు చేసి సకాలంలో సమాచారం అందించాలని కోరారు. తద్వారా నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి విమర్శలకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ప్రక్రియను సజావుగా జరిగే విధంగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాధవ రెడ్డి మాట్లడుతూ ఎన్నికల విధుల నిర్వహణలో అంతర్ రాష్ట్ర జిల్లాల పాలన అధికారులు, జిల్లా పోలీసు అధికారులు సరిహద్దు పోలీస్ స్టేషన్లకు సంబంధించిన అధికారులు సమన్వయ సహకారాలు ఇచ్చి పుచ్చుకోవాలన్నారు. కర్ణాటక ప్రాంతం నుంచి జిల్లాలో అక్రమంగా, లిక్కర్, ఇతర వస్తువులు, కానుకలు, డబ్బు తదితర వాటినే తరలించే అవకాశం ఉందని ప్రత్యేక నిఘా చర్యలు అవసరమని తెలిపారు. సరిహద్దు పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అధికారులు ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ ను ఏర్పాటు చేసుకుని సమాచారం తెలిసిన వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే జిల్లా పోలీస్ అధికారికి కాల్ చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రశాంతంగా సక్రమంగా నిర్వహించేందుకు సరిహద్దు రాష్ట్రాల పోలీసు అధికారుల సమాచారం ఎంతో అవసరమన్నారు. సరిహద్దు రాష్ట్రాలు ఏర్పాటు చేసుకునే చెక్ పోస్ట్ అధికారులు, సిబ్బంది ఒకరి కొకరు సహకరించుకోవాలన్నారు. ఎలాంటి సమాచారం అందిన తక్షణమే అందిస్తే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. దీనికై ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పనులు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చెక్ పోస్ట్ లలో వాహన తనిఖీ పగడ్బందీగా జరగాలన్నారు. సీజ్ చేయాల్సిన సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలను, విధి విధానాలను గురించి జిల్లా ఎస్పీ వివరించారు.

## బాలికల భవితకు ఆసరా చదువుల ఒడి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : అత్యంత వెనుక బడిన రాయదుర్గం నియోజకవర్గంలో టిడిపి హయాంలో బాలికా విద్యను ప్రత్యేక శ్రద్ధతో ప్రోత్సహించామని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా చదువుల ఒడిపై సోమవారం ఆయన 48వ వీడియోను విడుదల చేశారు. 2016-19 మధ్యన మూడేళ్ల పాటు 1426 మంది బడి మానేసిన బాలికలను గుర్తించి, తిరిగి వారిని బడుల్లో చేర్పించామన్నారు. జగన్మోహన్ రెడ్డి అమ్మ ఒడి పథకం పెట్టక ముందే తాను చదువుల ఒడి పేరుతో బాలికలకు చదువు చెప్పించే గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించానన్నారు. పాఠశాల విద్య పూర్తి చేసుకున్న బాలికలను ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ కోర్సుల్లో చేర్పించడంతో పాటు వారి ఫీజ్ లను తామే భరించామని తెలిపారు. వెనుకబడిన రాయదుర్గంలో చిన్న వయసులోనే బాలికలు కూలికి వెళ్లడం, వ్యవసాయ పనులు చేయడంతో వారి జీవితాలు దుర్భరంగా మారతాయనే ఉద్దేశంతో బాలికల విద్య వ్యాప్తికి చర్యలు తీసుకున్నామన్నారు. చదువుల ఒడి కార్యక్రమం ద్వారా చదువులు కొనసాగించిన వారిలో పలువురు వివిధ ఉద్యోగాల్లో రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అప్పటి ఆర్డీఓ రామారావు, ఎమ్మార్వో కతిజిన్ కుబ్రాలు ఎంతో చురుకుగా పనిచేశారన్నారు. అప్పట్లో విద్యశాఖ మంత్రిగా ఉన్న గంటా శ్రీనివాసరావును రాయదుర్గానికి పిలిపించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించా మన్నారు. బడి మానేసిన వందలమంది బాలికలను చదివించి, ఉన్నతంగా తీర్చి దిద్దినందుకు తానెంతో సంతోష పడుతున్నానన్నారు.ే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య వ్యవస్థను నాశనం చేస్తున్నాడని, స్కూళ్లను మూసేస్తున్నాడని ఆయన మండిపడ్డారు. సంస్కరణల పేరుతో చేస్తున్న వికృత చేష్టల వల్ల చాలా మంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కాలవ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే విద్యా రంగానికి మంచి రోజులు వచ్చేదని ఆయన అభిప్రాయపడ్డారు.

# కియా కార్లతో అనంతకు ప్రపంచస్థాయి గుర్తింపు

మొదటి పేజీ తరువాయి



మాట ఇస్తే నిలబెట్టుకుంటానంటున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం, వారంలో సీపీఎస్ రద్దు, 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ఏడాదికి 6500 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ఏమైంది? అని ప్రశ్నించారు. 45 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్ హామీ ఏమైంది? కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచి బాదుడే బాదుడు. ఆర్టీసీ ఛార్జీలు మూడు సార్లు పెంచి బాదుడే బాదుడు. ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి బాదుడే బాదుడు తో ప్రజలని ఇబ్బంది పెట్టారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు పెంచి, క్వార్టర్ బాటిల్, ఇంటి పన్ను, చెత్తపన్ను పెంచి, నిత్యావసర ధరలు పెంచి బాదుడే బాదుడు.జగన్ కటింగ్ మాస్టర్ కూడా.. అనంతలో ఉండే అన్న క్యాంటీన్ కట్, పెళ్లికానుకలు కట్, పండుగ కానుకలు, చంద్రన్న బీమా కట్, స్కూల్ ఫీజురీయింబర్స్ మెంట్, 6 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ కట్ చేశారన్నారు. పండుగ కానుకలు కట్, రంజాన్ వస్తే మసీదులకు చంద్రబాబు ఇచ్చే డబ్బులు కట్. ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలోనే 100 సంక్షేమ పథకాలు కట్ చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఈ సైకో జగన్ అని తెలిపారు.

ప్రతి ఇంటింకి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. ఇక 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు ప్రతి నెల రూ.1500 చొప్పున, ఏడాదికి రూ.18వేలు, ఐదేళ్లలో రూ.90 వేలు మీకు అందించే బాధ్యత మన ప్రభుత్వం తీసుకుంటుంది అని అన్నారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే హక్కు కూడా మన ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ముస్లిం సోదరులు కూడా ఆలోచించాలి. మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చామన్నారు. రంజాన్ మాసం వస్తే రంజాన్ తోఫా ఇచ్చాం. మసీదులకు రంగులు వేసేందుకు డబ్బులు ఇచ్చాం. ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం ఇచ్చాం, దుల్హన్ పథకం ద్వారా పెద్దఎత్తున నిధులు అందజేశామన్నారు. జగన్ వచ్చిన తర్వాత మైనార్టీలపై దాడులు పెరిగాయి. ఏకంగా వీడియో పెట్టి అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడిందనారు. అనంతపురం పట్టణానికి వస్తే.. విద్యావంతులు పుట్టిన నేల ఇది. పట్టణానికి రాజకీయ చైతన్యం ఎక్కువ. ప్రభాకర్ చౌదరి నాయకత్వంలో రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నారు. బాబు సూపర్ -6 హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాగా పనిచేసిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తామన్నారు. ఇక్కడో శాసనసభ్యుడు అనంత వెంకట్రామి రెడ్డి పెద్ద అవినీతి పరుడు. చేతగాని కమీషన్ ఎమ్మెల్యే. 9 నెంబర్ సింబల్ అని మీరందరూ చెప్పారు. ఎవరైనా వెళితే హడావుడిగా ఫోన్ కొడతాడు. 9 నెంబర్లు కొట్టి బిల్డప్ ఇస్తాడు. ఏ ఒక్క పని జరగదన్నారు.

## కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి : ఎంఈఓ మల్లారెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక కేజీబీవీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ నుంచి ఆరవ తరగతి, ఇంటర్మీడియట్తో పాటు 7, 8వ తరగతిలో మిగిలిన సీట్ల భర్తీకోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. ఆన్లైన్ వెబ్సైట్ (హెచ్‌టిటిపిఎస్: ఐఐఎపికెజిబివి. ఎపిసిఎఫ్ఎస్ ఎస్.ఐఎన్) లో అప్లై చేయాలన్నారు. సీట్లు భర్తీలో అనాధ పిల్లలు, డ్రాపోట్స్ విద్యార్థినులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందన్నారు, ఏప్రిల్ 11వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, కావున ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మహిళ సాధికారతతోనే సమాజాభివృద్ధికి దోహదపడుతుంది

**- ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి సమాజ శ్రేయోభివృద్ధి కోసం పాటుపడాలని అనే నినాదంతో కులమతాలకు అతీతంగా స్త్రీ విద్య కోసం పాఠశాలలను స్థాపించిన గొప్ప సంఘసంస్కర్త మొట్టమొదటి ఉపాధ్యాయుని రచయిత్రి సావిత్రిబాయి పూలే వర్ధంతి మరియు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలోని స్థానిక చల్లా కాంప్లెక్స్ లో మహిళా సంఘం వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా మహిళా సంఘం అధ్యక్షురాలు సిలినా చౌదరి, జిల్లా వినియోగదారుల సంఘం గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ వార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమాధి కోసం ప్రజాస్వామిక ప్రజా చైతన్యం ప్రజా అభివృద్ధి కోసం మహిళా సాధికారతో మహిళల ప్రోత్సాహంతోనే సమాజ అభివృద్ధి తోడ్పాటు నందిస్తుందని మహిళల చైతన్యంతోనే ప్రజాస్వామ్యం ముందడుగు వేయడానికి దోహద పడుతుందని తెలియజేశారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్ల కిషోర్ చౌదరి, మహిళా సంఘం అధ్యక్షులు సిలినా చౌదరి జిల్లా వినియోగదారుల సంఘం సమాఖ్య గౌరవా ధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, సోషల్ వర్కర్లు అరుణకుమారి, జర్నలిస్ట్ లింగప్రసాద్, ఓల్డ్ రాజు, వినయ, పాస్టర్ జాన్ పాల్, జైపాల్ దేవిడ్పాల్ ఓబద్యాపాల్ మల్లి తదితర మహిళా సంగం కార్యకర్తలు, మహిళలు వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గుమ్మగట్టలో భూమి పట్టాలు పంపిణీ

గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండలంలో గల అసైన్డ్ భూముల పట్టాల మంజూరు కార్యక్రమంలో మండల ఎంపీపీ భవాని, జెడ్పిటిసి మహేష్, మండల కన్వీనర్ గౌని కాంతా రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవింద్ లు పాల్గొని 58 మంది లబ్ధిదారులకు భూమి పట్టాలు పంపిణీ చేయడమైనది. రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి ఆదేశాల మేరకు మండల 58మంది లబ్ధిదారులకు 66 ఎకరాల 88 సెంట్లు భూమి పట్టాలు పంపిణీ చేయడమైనది. జగనన్న పట్టాల మంజూరులో దళితులకు భూ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి భూముల లేని నిరుపేదలకు భూ పంపిణీ చేసి పేదలను ఆదుకోవడమైనది. ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట చిత్ర శేఖర్, గుమ్మగట్ట రాజు, ఎంపీటీసీ ఈశ్వర్ రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, ఎన్ వన్నూరు స్వామి, ముడ్లప్ప, మెంబర్లు దేవరాజు వన్నూరు స్వామి, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు విఆర్వోలు ముకుంద, రామకృష్ణ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


**టెండర్ నోటీసు**

నెంబర్: 15/2023-24 తేది: 11-03-2024

ఈ క్రింద కనబరచిన హంద్రీ నీవా సుజల స్రవంతి కార్యనిర్వాహక ఇంజనీరు డివిజన్ నెం.7. అనంతపురము వారి కార్యాలయమునకు అద్దె ప్రాతిపదికన వాహనమును సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది.

| క్రమ సంఖ్య | అధికార మరియు కార్యాలయం | కాలము పరిమితి | విలువ రూ॥ వాహనము రమకు మరియు రకము |
|---|---|---|---|
| 1. | కార్య నిర్వాహక ఇంజనీరు, హంద్రీ నీవా సుజల స్రవంతి విభాగము:7 అనంతపురము - 1 నెం. | 2 నెలలు | విలువ రూ.10.00 లక్షలు తక్కువ కాకుండా మరియు వాహన రకము బొలేరా, సుమో మరియు తత్సమానమైన మోడల్ అంతకు పై మోడల్ కండీషన్‌లో గల వాహనము |
| 2. | ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, హంద్రీనీవా సుజల స్రవంతి విభాగము:5 అనంతపురము - 1నెం. | 2 నెలలు | విలువ రూ.10.00 లక్షలు తక్కువ కాకుండా మరియు వాహన రకము బొలేరా, సుమో మరియు తత్సమానమైన మోడల్ అంతకు పై మోడల్ కండీషన్‌లో గల వాహనము |
| 3. | ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, హంద్రీనీవా సుజల స్రవంతి విభాగము:6 అనంతపురము - 1నెం. | 2 నెలలు | విలువ రూ.10.00 లక్షలు తక్కువ కాకుండా మరియు వాహన రకము బొలేరా రకము సుమో మరియు తత్సమానమైన మోడల్ అంతకు పై మోడల్ కండీషన్‌లో గల వాహనము |
| 4. | ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, హంద్రీనీవా సుజల స్రవంతి ఉప విభాగము:7 అనంతపురము - 1నెం. | 2 నెలలు | విలువ రూ.10.00 లక్షలు తక్కువ కాకుండా మరియు వాహన రకము బొలేరా, సుమో మరియు తత్సమానమైన మోడల్ అంతకు పై మోడల్ కండీషన్‌లో గల వాహనము |
| 5. | ఉప కార్య నిర్వాహక ఇంజనీరు, హంద్రీనీవా సుజల స్రవంతి ఉప విభాగము:8 అనంతపురము - 1నెం. | 2 నెలలు | విలువ రూ.10.00 లక్షలు తక్కువ కాకుండా మరియు వాహన రకము బొలేరా, సుమో మరియు తత్సమానమైన మోడల్ అంతకు పై మోడల్ కండీషన్‌లో గల వాహనము |

గమనిక:
1. క్రమ సంఖ్య 1 నుండి 5 వరకు గల అధికారులకు వాహనమునకు వాహనము 1 కి నెలకు రూ. 35,000/- మించకుండా, 2,500 కి.మీ. నెలకు అన్ని పన్నులతో సహా మరిన్ని వివరాలకు కార్యాలయం నందు సంప్రదించగలరు.
2. సీల్డ్ కొటేషన్లు 31.03.2024వ తేది లోపల క్రింది కార్యాలయంలో సమర్పించవలెను.

స్థలం: అనంతపురము

సం/-
కార్యనిర్వాహక ఇంజనీరు,
హంద్రీనీవా సుజల స్రవంతి డివిజన్ సంఖ్య :7
అనంతపురము.

# నూతన మసీదు ప్రారంభం
## -కేతిరెడ్డిని సన్మానించిన ముస్లిం సోదరులు



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపేట గ్రామంలో సోమ వారం తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నూతనంగా నిర్మించిన మసీదును ప్రారం భించారు. ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు కేతిరెడ్డి హాజర య్యారు. మసీదును ప్రారంభించి ప్రార్థన నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్యేను శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. మసీదును ప్రారంభిం చడంతో సంతోషంగా ఉందని ప్రార్థన మందిరాలు వారి మతాలకు సంబంధించి ఎంతో విలువైన మందిరాలని ఆయన అన్నారు. అనంతరం అన్నదానం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రమేష్ నాయుడు, మండల సీనియర్ నాయకుడు బాల రమేష్ బాబు, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, బోగాలు కట్ట బ్రహ్మానందరెడ్డి, డిపుల్ శంకర్, ఓగేటి శ్రీరంగ అవుకు రాజు రామ్మోహనం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ మద్దినేశ్వర రథోత్సవం
## భక్తిశ్రద్ధలతో మార్మోగిన మధ్యనేశ్వర స్వామి దేవాలయం



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం రూరల్ పరిధిలోని శ్రీ మధ్యాహ్నేశ్వర దేవాలయంలో భక్తిశ్రద్ధలతో సోమవారం ఘనంగా రథోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో స్వామి గారికి ప్రత్యేక పూజలు, హెూమం, భజన కార్యక్రమాలు, తదితర కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బస్సు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ మధ్యనేశ్వర రథోత్సవ కార్యక్రమానికి మెట్టు గోవింద్ రెడ్డి కుమారులు మెట్టు విశ్వనాథరెడ్డి, ఉపేందర్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పుల్లంపల్లి పెద్దిరెడ్డి, పెద్ద సంఖ్యలో ప్రజా ప్రతినిధులు పాల్గొని స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి గారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కర్ణాటక ఆంధ్ర రాష్ట్రాల నుండి భక్తాదులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం కోసం భూమి పూజ



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సోదనపల్లి-పోతురాజుకాలువ మధ్య ఉన్న మరువవంక దగ్గర హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు వైఎస్సార్సీపీ నాయ కులతో కలసి సాంబ శివారెడ్డి, వీరాంజనేయులు భూమి పూజ చేశారు. పి.ఎం.జి.ఎస్. వై.క్రింద దాదాపు రూ.6.32 కోట్లు నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు గ్రామాల ప్రజలు రాకపోకలకు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారన్నారు. వర్షాకాలంలో మరువ పారతుండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగి ఉండేది అన్నారు. రెండు గ్రామాల ప్రజలు సమస్యను ఎమ్మెల్యే జొన్నగడ్డ పద్మావతి దృష్టికి తీసుకురావడంతో పరిష్కారానికి కృషి చేస్తానని గతంలో మాటివ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండడం కోసం బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో రెండు గ్రామాల ప్రజలు వర్షాకాలంలో శింగనమల చెరువు మరువ పారితే రాకపోకల సమస్య ఉండేదన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. రెండు గ్రామాల ప్రజల కష్టాలను గుర్తించి, బ్రిడ్జి నిర్మాణం కొరకు కృషి చేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి,ఎంపీ తలారి రంగయ్యకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గళం ఎత్తడంలో పోరాట యోధుడు నారా లోకేష్ : జెసి అస్మిత్ రెడ్డి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్**



ప్రజా సమస్యలపై గలమెత్తడంలో పోరాటయోధుడు యువనేత నారా లోకేష్ అని తాడపత్రి ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎత్తిన పసుపు జెండా దించకుండా ఇక్కడి కార్యకర్తలు పోరాడుతున్నారని దీమా వ్యక్తం చేశారు. తాడిపత్రి మున్సిపాలిటీని ప్రభాకర్ రెడ్డి నెంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. రాబోయే ప్రజా ప్రభుత్వంలో తాడపత్రి మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మా ప్రాంత ప్రజలు కష్టజీవులని కన్నీటితోనైనా సాగు చేసే శక్తి ఇక్కడి ప్రాంత రైతులకు ఉందని తెలియజేశారు. చాగల్లు పెండేకల్లు రిజర్వాయర్లు వడగూరు యాడికి బ్రాంచ్ కాలువలు నిర్మించామని తెలిపారు. తమకు నీటి కేటాయింపులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని తెలిపారు. ఇక్కడి ప్రాంతానికి నీటిని కేటాయించి ఆదుకోవాలని కోరారు. 2006లో జెసి దివాకర్ రెడ్డి హయాంలో జెసి నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని మంజూరు చేయించారని తెలియజేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఈ నీటి పథకాన్ని విస్తరించి తాడపత్రి దాహార్తిని తీర్చాలన్నారు. తాడపత్రి పరిధిలో 20వేల మంది చేనేత కార్మికులు ఉన్నారని ఈ ప్రభుత్వంలో వారికి ఎటువంటి సహకారం అందలేదన్నారు. తమ ప్రాంతం నాపరాయి గ్రానైట్ పరిశ్రమలపై 30 వేల కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని రాయల్టీ ట్యాగ్సేషన్ పెంచడం వల్ల 80% వరకు పరిశ్రమలు మూతపడటంతో కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక గ్రానైట్ పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. తాడపత్రి నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తమదని తెలియజేశారు.

### కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటాం.

ప్రజల తరపున పోరాడుతున్న టీడీపీ కార్యకర్తలపై, జనసైనికులపై దొంగ కేసులు పెడుతున్నారు. బాబు ని అరెస్ట్ చేసినప్పుడు నాకు ఫోన్ చేసిన మొదటి వ్యక్తి పవనన్న. ధైర్యంగా ఉండాలని, అండగా నిలబడతానని చెప్పారు. ఆనాడు పవనన్న ప్రత్యేక విమానంలో రావాలంటే పర్మిషన్ ఇవ్వలేదు. రోడ్డు మార్గంలో వస్తుంటే బోర్డర్ లో 3 గంటలు ఆపేశారు. అలాంటి వారికే రక్షణ లేకపోతే ఇక మన పరిస్థితి ఏమిటి?

టీడీపీ-జనసేన కలిసికట్టుగా పోరాడాలి. మన మధ్య చిచ్చుపెట్టేందుకు వైకాపా పేటియం బ్యాచ్ కుట్రలు చేస్తోంది. అప్రమత్తంగా ఉండాలి. ఒకే నినాదంతో అందరం ఉండాలి. సైకో పోవాలి-సైకిల్ రావాలి. బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమంలో బాగా పనిచేసిన వారికి ఉత్తమ కార్యకర్త అవార్డు ఇవ్వడం జరిగింది. సీనియర్లు, జూనియర్లను సమానంగా గౌరవిస్తా. పనిచేసేవారినే ప్రోత్సహిస్తా, పదవులు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి సిద్ధం సభలకు మందు బిర్యాని పొట్లాలు ఇచ్చిన ఎవరు రావడం లేదన్నారు. నారా లోకేష్ శంఖారావం సభకు వేలాదిగా ప్రజలు వస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధం అంటున్నారు ఆయన దేనికి సిద్ధము ముందు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

తాడపత్రి జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా శంఖారావం పూజిస్తున్న యువ నేత లోకేష్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తాడపత్రిలో గత ఐదేళ్లుగా రాక్షస పాలన కొనసాగుతోందన్నారు. తాడపత్రి నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా శూన్యమని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ గా ప్రభాకర్ రెడ్డి గెలిచినప్పటికీ ఏ పని చేయకుండా అడ్డుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అభివృద్ధి చేయమని గెలిపిస్తే ప్రతిపక్ష నేతల ఇళ్లపైకి మారణాయుధాలతో వెళుతున్నారని తెలియజేశారు. తాడపత్రి అభివృద్ధి చెందాలంటే ఉమ్మడి అభ్యర్థి అష్మిత్ రెడ్డిని గెలిపించాలని కోరారు.





# మహిళల సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పాలన
## వైయస్సార్ చేయూత నిధులు విడుదల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి
### 4600మంది మహిళలకు రూ.8.62కోట్ల మెగా చెక్కు అందచేత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో మహిళల సాధికారతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరిపాలన కొనసాగిస్తున్నారని, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నంతకాలం సంక్షేమ పథకాలను నిర్విరామంగా కొనసాగిస్తారని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైయస్సార్ చేయూత సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రంలో అనేక వినూత్నమైన కార్యక్రమాలను తీసుకొచ్చినట్లు తెలిపారు. మహిళల సాధికారత కోసం వారిని అన్ని రకాల ప్రోత్సహించి, సమాజంలో వారి పట్ల ఆత్మగౌరవం పెంచాలన్న లక్ష్యంతో పాలన సాగిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద మహిళలందరికీ సొంతింటి కలను నెరవేర్చాలన్న ఆలోచనతో రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మంది లబ్ధిదారులకు ఇంటి నివాస స్థలాలను మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. వారి సొంతింటి కలలు సాకారం చేయాలన్న గొప్ప ఆశయంతో వాటిని నిర్మాణాలకు రూ.1.80వేల ఆర్థిక సాయం అందించి రాష్ట్రంలో 16 లక్షల ఇంటి నిర్మాణ పనులకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇంటి నివాస స్థలాలకు సంబంధించి మహిళలకు వాటిపై పూర్తి హక్కులు కల్పించే విధంగా ఎ లాంటి ఖర్చులు లేకుండా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించిన ధృవీకరణ పత్రాలను మహిళల పేరిట అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు. గ్రామస్థాయిలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామస్థాయి నుంచి ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా అవినీతి రహిత పాలనను ప్రజలకు చేరువ చేస్తుంటే అది ప్రతిపక్షాలకు రుచించడం లేదని విమర్శించారు. నిరుపేదల చదువుల కోసం అమ్మ ఒడి పథకంలో భాగంగా చిన్నారులకు ప్రతి ఏడాది రూ 15 వేలు వారి తల్లుల ఖాతాలకు జమ చేస్తున్నట్లు గుర్తు చేశారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా వారికి ప్రతి ఏడాది పంటల పెట్టుబడి కింద రైతు భరోసా పథకంలో భాగంగా రూ 13,500 లు వారి ఖాతాలకు జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళల తోడ్పాటుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఎంతగానో కృషి చేస్తున్నారని కితాబిచ్చారు. ఇప్పటికే సీఎం జగన్ 125 సార్లు బటన్ లు నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రూ 2.70 లక్షల కోట్ల రూపాయలు నేరుగా జమ చేసినట్లు తెలిపారు. వైకాపా ప్రభుత్వము నుంచి మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటేనే రాష్ట్ర ముఖ్యమంత్రి గా మరోసారి నన్ను ఆశీర్వదించాలని వైయస్ జగన్ రాష్ట్ర ప్రజానీకాన్ని కోరడం ఆయన ఆదర్శ పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్య ంగా ముఖ్యమంత్రి జగన్ పారదర్శక పాలన అందిస్తున్నారని, ఆయనకు అండగా నిలిచి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మండలంలోని 4600 మంది లబ్ధిదారులకు రూ.8కోట్ల62 లక్షల 25 వేల మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలిగొండ నరసింహులు, సర్పంచ్ మీనుగ లలిత, జడ్పిటిసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, పెన్నహెూబిలం ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ అశోక్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గౌరీ కి గోవిందు, తేజో నాథ్, ఎంపీడీవో అమృతరాజ్, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, ఓబయ్య, పార్టీ సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, దెయ్యాల నాగరాజు, చంగల మహేష్, ఆసిఫ్, వార్డు సభ్యులు ఓబులమ్మ, వశికేరి మల్లికార్జున, నెరమెట్ల సర్పంచ్ యోగేంద్ర రెడ్డి, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, ఎర్రి స్వామి రెడ్డి మాజీ జెడ్పిటిసి తిప్పయ్య వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఎవర్నీ వదలం... చట్టం ముందు అందరూ సమానమే

## – జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం ఆరుగుర్ని ఉద్యోగాల నుండీ డిస్మిస్ చేశారు. వీరిలో ఒక హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుళ్లు మరియు జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేస్తున్న ఓ జూనియర్ అసిస్టెంటు ఉన్నారు. 2019 వ సంవత్సరంలో తాడిపత్రి పట్టణంలో పని చేస్తున్న ఓ హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుళ్లు మట్కా నిర్వాహకులు/బీటర్లు, గంజాయి విక్రేతలతో నెలవారి మామూళ్లు పెట్టుకున్నారు. ఈ ఆరోపణలతో అప్పట్లో పోలీసు పరంగా విచారణ చేపట్టి తగు చర్యలులో భాగంగా సస్పెండ్ చేశారు. ఆతర్వాత కొన్నాళ్లకు రీఓక్ చేసి విధుల్లో చేర్చుకున్నారు. అప్పటి నుండీ పోలీసు పరంగా విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా విచారణలో ఆరోపణలు రుజువు కావడంతో సదరు హెడ్ కానిస్టేబుల్, నలుగురు కానిస్టేబుళ్లను ఉద్యోగాల నుండీ జిల్లా ఎస్పీ గారు డిస్మిస్ చేశారు. అదేవిధంగా అనంతపురం జిల్లా పోలీసు కార్యాలయంలో పని చేస్తున్న ఓ జూనియర్ అసిస్టెంట్ అనధికారికంగా ప్రయివేట్ చీటీలు నిర్వహించి ప్రజల నుండీ లక్షలాది రూపాయలు వసూలు చేసి ఎగ్గొట్టారు. ఈ ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ చేపట్టి రుజువు కావడంతో సదరు జూనియర్ అసిస్టెంటును ఉద్యోగం నుండీ డిస్మిస్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

## హనుమాన్ విగ్రహ నిర్మాణ పోస్టర్లు విడుదల



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ సమీ పంలో 135 అడుగుల హనుమాన్ విగ్రహ నిర్మాణమునకు మంత్రి పెద్దిరెడ్డి రామ చం ద్రారెడ్డి, కదిరి నియోజ వర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహమ్మద్ ల చేతుల మీదుగా హనుమాన్ విగ్రహ నిర్మాణ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా విగ్రహ నిర్మాణ సంకల్పకర్త శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వ హించడం జరిగిందని, త్వరలోనే విగ్రహ నిర్మాణం చేపడతా మన్నారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి జగనన్న వీరాభిమా నిగా ప్రజా సంకల్ప పాద యాత్రలో ఇడు పులపాయ నుండి ఇచ్చాపురం వరకు పాల్గొన్నారు. 2019లో జగనన్న ముఖ్యమంత్రి కావాలని కసాపురం ఆంజనేయస్వామి దేవాలయం నుండి శ్రీశైలం మల్లికార్జున దేవాలయం వరకు పాదయాత్ర చేశాన న్నారు. అదే క్రమంలో 2024 మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావా లని ఎనిమిది నెలలు గా హనుమాన్ మాల దీక్షతోపాటు 135 అడుగుల హనుమాన్ విగ్రహము 6 కోట్ల రూపాయలు అంచనా తో నిర్మాణము పను లు మొదలు పెడతా మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ చారిట బుల్ ట్రస్ట్ సేవా సంఘం సభ్యులు, జగనన్న అభిమాన సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి, వైకాపా నాయ కులు పాల్గొన్నారు.

## వైద్యుల స్పోర్ట్స్ మీట్..

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కదిరి బ్రాంచ్ వారి ఆధ్వ ర్యంలో సోమవారం పట్టణంలో కదిరి తాలూకా పరిధిలోని డాక్టర్లకి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. షటిల్, క్రికెట్ క్రీడలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ డాక్టర్లు శంకరయ్య, డాక్టర్ నాగరాజు, డా క్టర్ రమణయ్య, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ ప్రసాద్ విచ్చేసి యువ డాక్టర్లకు ప్రోత్సాహాన్ని అందించారు. షటిల్ డబుల్ విభాగంలో విన్నింగ్ టీం గా డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ సి వి మదన్ కుమార్ , రన్నర్స్ గా డాక్టర్ రమేష్ నాయక్, భాను ప్రకాష్ నాయక్ టీం నిలిచారు. షటిల్ సింగి ల్స్ లో డాక్టర్ చంద్రశే ఖర్ రెడ్డి విన్నర్ గా, డాక్టర్ మదన్ కుమార్ సి వి రన్నర్ గా నిలి చారు. క్రికెట్ నందు డాక్టర్ మదన్ యువ సేన టీం డాక్టర్ మోహ న్ నాయక్ యువసేన టీం పై గెలుపొందారు. వారందరికీ వారందరికీ సీనియర్ డాక్టర్లు ధన్య వాదాలు తెలుపుతూ మెమెంటోలని అందజేశారు. అలాగే ఈ కార్యక్రమం చక్కగా నిర్వహించడానికి నిరంతరం కృషి చేసిన ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ భాస్కర్ నాయక్ ను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిం చి ఐఎంఏ ప్రెసిడెంట్ అయిన డాక్టర్ మదన్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ఒత్తిడి తో కూడిన ఈ డాక్టర్స్ లైఫ్ లో క్రీడలు అవసరం ఎంతో ఉందని దానివలన శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని యువ డాక్టర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ హుస్సేన్ ట్రెజరర్ డాక్టర్ విద్యాసాగర్, కదిరి తాలూకా పరిధిలోని పి హెచ్ సి డాక్టర్లు కదిరిలోని డాక్టర్లం దరూ పాల్గొన్నారు.



# జతకట్టిన జెండాలన్నీ కనుమరుగు ఖాయం

## – కదిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్. మక్బూల్



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రం నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం నిర్వహించినటు వంటి ఎన్నికల ప్రచా రంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో జతకట్టిన జెండాలన్నీ కనుమ రుగైపోతాయని జోస్యం చెప్పారు. ప్రజా ప్రభుత్వమే మరోమారు అధికారాన్ని చేపట్టబోతోందని పేర్కొన్నారు. సోమవారం ఉదయా న్నే ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్న మండల ప్రజల ఆదరా భిమానాలకు ధన్యు డనని, జగనన్న అందించినటువంటి సంక్షేమ పాలనకే ప్రజలు పట్టం కట్టాలని ప్రజలను కోరారు.ఎన్నికల తర్వాత రాష్ట్రంలో మిగిలేది ఒకే ఒక జెండా అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా అని.. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్సిపిని గెలిపిం చడానికి ఎన్నికలు ఎప్పుడు అంటూ ప్రజలు ఎదురుచూ స్తున్నారని తెలిపారు. జగనన్న విజయా నికి మండల వైఎస్సార్సీపీ కార్యకర్తలు చేస్తున్న శ్రమను ఖచ్చితంగా గుర్తిస్తామని, మండ లంలో గత ఎన్నికలలో వచ్చిన మెజారిటీ కంటే అత్యధిక మెజారిటీ సాధించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రజలకు మేలు జరగా లంటే మరోసారి జగనన్నను ముఖ్య మంత్రిని చేయడంతో పాటు అసెంబ్లీకి పోటీ చేస్తున్న తనని, హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంత మ్మకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ గజ్జల రవీంద్ర రెడ్డి, ఎంపీపీ తాతం జగన్మోహన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, సర్పంచ్ రహామ తుల్లా జేసిఎస్ మండ ల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది ఫైజుల్లా,మండల ఆర్బికే చైర్మన్ శంకర్ నాయుడు, ఎంపీటీసీ ఇక్బాల్ వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశంలో ఉద్రిక్తత..

## – పోడియంపైకి హ్యాండ్‌మైక్ విసిరిన సంఘటన





**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరి ష్కారానికి శాసనస భ్యులు కేతిరెడ్డి వెంక ట్రామిరెడ్డి గ్రామాలలో విరివిగా పర్యటిస్తున్న. సంబంధిత అధికా రులు నిర్లక్ష్యం వహిస్తు న్నారని, రానున్న ఎన్ని కలలో ప్రస్తుత ప్రభు త్వానికి నష్టం కలిగేలా ప్రవర్తిస్తున్నారంటూ సోమవారం నిర్వహిం చిన మండల సర్వ సభ్య సమావేశంలో గ్రామ సచివాలయాల కార్యదర్శి భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన చేతిలోని హ్యాండ్ మైకును పోడియం వైపు విసరగా, వెనక ఉన్న గోడకు తగిలి ముక్కలై జెడ్పిటిసి తలకు తగలడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సోమవారం ఎంపీపీ ఆదినారా యణ ఆధ్వ ర్యంలో చేపట్టిన సర్వసభ్య సమావే శంలో రామస్వామి తండా, అడవి బ్రాహ్మ ణపల్లి తాండా, ముక్తా పురం, నాగారెడ్డిపల్లి, దొరికిల్లు, పొడ రాళ్ల పల్లి, బండ్లపల్లి, మం డల కేంద్రమైన ముది గుబ్బ తదితర ప్రాంతా లలో కథ కొద్దిరోజు లుగా తీవ్ర త్రాగునీటి సమస్య నెలకొందని, అధికారులకు దృష్టి తెచ్చిన ఫలితం లేదని సర్పంచులు సమా వేశం దృష్టికి తేవడం జరిగింది. సంకేపల్లి సమీపాన శివరాత్రి సందర్భంగా నిర్వహిం చే వీరనారాయణ స్వామి పరసకు వేలా దిగా భక్తి జనం తరలి రానున్నారని ,వారి అవసరాల నిమిత్తం తాగునీటి సౌకర్యం కల్పించాలని స్వయంగా తాను ఆదేశించిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికా రుల తీరుపై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ మార్మోల గ్రామాలైన మల్లేపల్లి, తప్పేంటి వారి పల్లి, కొండగట్టు పల్లి, పైపేడు తదితర ప్రాంతాలలో త్రాగునీటి సమస్య కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిం చామని ఎంపీపీ ఈ సందర్భంగా తెలిపారు. వేసవిలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రణాళికను రూపొం దించాలని అధికారు లకు ఎంపీపీ తెలుపు తున్న సమయంలో సమావేశ మందిరంలో ఉన్న గ్రామ సచివాల యాల కార్యదర్శి భాస్కర్ మైకు తీసు కొని త్రాగునీటి సమస్య తీర్చడంలో అధికారు లు నిర్లక్ష్యం వహిస్తు న్నారన్నారు. ఎన్నికల కోడ్ ప్రకటించే సమ యంలో పనులు ఏ విధంగా చేపడతారని, ప్రజా సమస్యల పరి ష్కారం కోసం సాధన సభ్యులు పర్యటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకా వడం లేదని, తద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగి ప్రభావం ఏర్పడిం దంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేతిలోని మైకు ను పోడియం వైపు విసిరారు. ఆదాటికి గోడకు తగిలి ముక్కలై మైక్ కింద పడగా జడ్పిటిసి తలకు స్వల్ప గాయమైంది. సమావేశ మందిరం లోకి అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించి సభా మర్యాదను కించే పరిచేలా ప్రవర్తించడం దారుణమని వీటిపై చర్యలు తీసుకుంటా మని ఎంపీపీ తెలిపారు. అనంతరం సమావేశం సజావుగా కొనసాగింది, రాజకీయ దురుద్దేశంతోనే సమావేశంలో అల్లర్లు సృష్టించడానికి ప్రయత్నించారని కొందరు కామెంట్ చేశారు. మండల కొనసాగు తున్న వర్గ పోరు కారణంగానే ఇలాంటి సంఘటన జరిగిందంటూ మరికొందరు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, మండల ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ చిన్న బాలముని, మండల కన్వీనర్ సివి నారాయణరెడ్డి, ఎంపీడీవో జీయన్ ఎస్ రెడ్డి, పలువురు పంచాయతీ సర్పం చులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# అరాచక పాలన సాగిస్తున్న జగన్‌ను సాగనంపాలి

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్



మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని అరాచక పాలన సాగిస్తున్న జగన్ సాగనంపాలని సదుద్దేశంతో బిజెపి జనసేన పార్టీలతో పొత్తుతో రాష్ట్ర భవిష్యత్తును మార్చలన్న తలంపుతో చారిత్రాత్మక నిర్ణయాన్ని బాబు తీసుకున్నారనిఅభ్యర్థి డాక్టరు సునీల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా అధినేత చంద్రబాబు పొత్తు నిర్ణయం తీసుకోవడం అభినందనీయ మన్నారున్నారు. మరి ముఖ్యంగా వైసీపీ నిరంకుశ పాలనను తుదముట్టించేందుకు టిడిపి ,జనసేన ,బిజెపి లు కలిసి 2024 లో సిద్ధం అయ్యయని తెలిపారు. జగన్ రెడ్డి పాలనలో ఆంధ్రప్ర దేశ్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షో భంలోకి కూరుకుపోయిందని చేప్పారు. దీంతో అన్నాంధ్ర ప్రదేశ్ గా ఖ్యాతిగడించిన రాష్ట్రం నేడు అప్పులాంధ్ర ప్రదేశ్ గా ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం మార్చేసిందని దుయ్య పట్టారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలపై మునుపె ప్పుడు లేని విధంగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో దాడుల దమన కాండలు సాగించిం దని ఆరోపించారు . బీసీలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు లాంటిదని ఇటీవల జరిగిన జయహో బీసీ కార్యక్రమం ద్వారా మరోసారి రుజువైందన్నారు. తెలుగుదే శం పార్టీపై కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దలకు కూడా నమ్మకం కలిగిందని అందుకే కేంద్రమే పొత్తులకు ఆహ్వానించిందని చెప్పుకొచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న , రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప, జిల్లా కార్యదర్శి రవి భూషణ్, మాజీ ఎంపీపీలు అశ్వత రామప్ప, అరుణా ఆదినారా యణ, మాజీ కన్వీనర్ రామాంజనేయులుపాల్గొన్నారు.

### బాధితులను ఆదుకోవడంలో

# ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంటుంది

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం బాధితులను ఆదుకోవడంలో ఎల్లప్పుడూ కృత నిశ్చయంతో ఉంటుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో నియోజకవర్గంలోని ఏడు మంది వివిధ కారణాలతో దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్నవారికి ఆదుకునేందుకుగాను ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఏడు మందికి 14.05 లక్షలు విలువ చేసే చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా రాష్ట్రంలో వివిధ దీర్ఘకాలిక వ్యాధులకు, ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకుంటూ అండగా ఉంటుందని తెలిపారు. నా వంతుగా నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలుగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ కూడా తాను ఆర్థిక



సహాయాన్ని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ద్వారా ఇప్పించడంలో నాకు ఎంతో సంతృప్తి ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పలువురు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## బికే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి అధ్యక్షతన పెనుకొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు మాట్లాడుతూ బి కే పార్థసారథికి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేసిన తర్వాత భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. దానికి పార్థసారథి స్పందిస్తూ మనం రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉంది. దానికి మీరు సహకరించాలని కోరారు. సీనియర్ నాయకులు చెప్పినట్లు వచ్చే 2, 3 రోజుల్లో హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత భారీ స్థాయిలో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ నరసింహారావు మాట్లాడుతూ బి.కె పార్థసారథికి దాదాపు 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉంది. మీ అభిమానాన్ని చూస్తుంటే నేను కూడా



బి.కె.పార్థసారథికి అభిమానిని అయ్యాను. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రస్తావించిన విషయాలను అన్ని జాతీయ తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి తెలుపుతానని చెప్పారు. ఈ కార్యక్రమానికి పెనుకొండ నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### టిడిపిలోకి చేరిన

# 17వైసీపీ కుటుంబాలు

**- ఆహ్వానించిన పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**

**పరిగి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలం గొరిపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో తెదేపా కార్యకర్తలు సాయి, అనిల్ ఆధ్వర్యంలో నుండి వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశంలో పార్టీలోకి 17కుటుంబాలు గొర్రెపల్లి నుండి అంజనేయులు, మల్లికార్జున, నరేంద్ర, సంజువరాయుడు, అభి, హరి, అంజి, తిప్పేస్వామి, నరసింహామూర్తి పార్టీలోకి చేరారు. అదేవిధంగా మాజీ జెడ్పిటిసి బీచిగానిపల్లి సర్పంచ్ బాలాజీ ఆధ్వర్యంలో ఊటుకూరు అశ్వర్థప్ప, మాజీ ఎంపీటీసీ, చౌడప్ప పాత్రగానపల్లి నంజప్ప



ఊటుకూరు, మల్లేష్ బీచిగాని పల్లి, రేవన్న, తిమ్మప్ప, నాని తదితరులు పార్టీలోకి చేరారు. వీరికి పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పార్టీ కండువాలేసి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఉచిత వైద్య శిబిరంతో ఆరోగ్యం పదిలం : మున్సిపల్ ఛైర్‌పర్సన్

**- మున్సిపల్ ఛైర్‌పర్సన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఉచిత వైద్య శిబిరంలో పేద ప్రజలకు ఆరోగ్యం పదిలంగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని నిరాశ్రయుల వసతి కేంద్రంలో క్రాంతి సొసైటీ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా సహకారంతో ఉచిత వైద్య శిబిరమును నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సాయిచంద్రిక 30 మందికి ఉచిత వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తదుపరి మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిరాశ్రయుల కేంద్రంలో ఉన్నవారికి వాటర్ డిస్పెన్సర్ సదుపాయం కొరకు షెల్టర్కు ఉచితంగా మెప్మా వారు అందించారు. ఈ షెల్టర్ ను మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ ప్రారంభించారని వారు




తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతి సొసైటీ కోఆర్డినేటర్ రామిరెడ్డి షెల్టర్ వారికి భోజనము టీ స్నాక్స్ కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, టీపిఆర్ఓ సుబ్బరాయుడు, సిఎంఎం/టీఎంసీ మెప్మా. వెంకటేష్, కౌన్సిలర్ బాల ఓబులమ్మ, ఆర్పీలు సరోజా, శారద తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు విచ్చేసిన గర్భిణీలకు గత 4 సంవత్సరాల 8నెలల నుండి పౌష్టిక ఆహారం, భోజన వసతిని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి



సవితమ్మ అందిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు విచ్చేసిన గర్భిణీలకు భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కింద పడి చిన్నారి మృతి

**బత్తలపల్లి మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని బృందావన్ కాలనీలో సోమవారం ఉదయం ఆటో తగిలి రెండేళ్ల చిన్నారి మృతిచెందిన ఘటన చోటు చేసుకుంది. బాధితుల వివరాల మేరకు బత్తలపల్లి మండలంలోని బృందావన్ కాలనీలో ప్లాస్టిక్ సామాన్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న బాషా, ఫాతీమా దంపతుల కుమార్తె షాహీద (2) సోమవారం ఉదయం ఇంటి వద్ద ఆడుకుంటోంది. అదే సమయంలో త్రాగునీరు ట్యాంకర్ తో వస్తున్న ఆటో డ్రైవర్ చిన్నారిని ఢీ కొట్టాడు. దీంతో చిన్నారి షాహీద అక్కడికక్కడే మృతిచెందినట్లు తండ్రి భాషా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.



## గొంతు కోసి దుకాణంలో నగదు, మెడలో గొలుసు చోరీ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎల్పికే పురంలో గుర్తుతెలియని ముగ్గురు దుండగులు అమృత అనే మహిళ ఇంటివద్ద చిల్లర దుకాణంలో ఉండగా దుండగులు గొంతు కోసి నగదును, గొలుసును చోరిచేసిన సంఘటన చోటుచేసుకుంది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమృత తన ఇంటి వద్ద చిన్న చిల్లర దుకాణం పెట్టుకుని జీవనాన్ని కొనసాగిస్తూ ఉంది. అనుకోకుండా ముగ్గురు దుకాణం వద్దకు వచ్చి బెదిరించి గొంతు కోసి మెడలోని గొలుసును లాక్కొని పారిపోయారు. గమనించిన స్థానికులు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలోని వైద్యులు వైద్య చికిత్సలు అందించి ఆమెకు ఎటువంటి ప్రాణాపాయం లేదని ధ్రువీకరించారు. బాధితురాలు అమృతా ఫిర్యాదు మేరకు వన్టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని, విచారణ చేపట్టారు.



## ఏపీజిబి నూతన భవనం ప్రారంభం

**రొద్దం, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ నూతన భవనాన్ని కదిరి రీజనల్ మేనేజర్ శ్రీదేవి ఆధ్వర్యంలో బ్యాంక్ చైర్మన్ రాకేష్ కర్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అందించే గృహ నిర్మాణం, వ్యవసాయ యాంత్రీకరణం, హార్టికల్చర్,



వ్యక్తిగత, వ్యాపార, వాహన, తదితర రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఖాతాదారుడుకి ఎటువంటి రుణ సదుపాయం కావాలన్నా బ్యాంకు అందిస్తుందని తెలిపారు. ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు నిత్య కుమార్, శివారెడ్డి, బ్రాంచ్ మేనేజర్ మనోజ్ కుమార్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 250 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరిక



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లిలో టీడీపీ నుంచి 250 కుటుంబాలు సోమవారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీ చరణ్ సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీ తో వైఎస్సార్సీపీ ను గెలిపించాలని కోరారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరికీ పార్టీ లో సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిద్ధం సభ విజయవంతం అవడంతో టీడీపీ జనసేన పార్టీలకు భయం పట్టుకుంటుందని చెప్పారు. మంత్రి భర్త శ్రీ చరణ్ రెడ్డి మండల వ్యాప్తంగా సుడి గాలి పర్యటన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్, సర్పంచ్ గంగాదేవి, వైస్ సర్పంచ్ వేణు, మహిళ విభాగం అధ్యక్షురాలు నాగమణి, ఎంపీటీసీ ఈశ్వరయ్య, స్థానిక నాయకులు సాయి, రామాంజి, శ్రీరాములు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మహి ళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యా యులు మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ



సందర్భంగా ఉపాధ్యా యులు అందరూ మాట్లాడుతూ మహిళ ల సేవల గురించి కొని యాడడం జరిగింది. రాబోయే భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాలలో రాణించా లని ముఖ్యంగా విద్యా ర్థినిలను భావి భారత దేశ మహిళా శక్తిగా తయారు చేయడంలో కీలకపాత్ర వహించాల ని వక్తలు తెలియ జేశారు. ఈ సందర్భం గా రత్నాబాయి, మంజుల, సతీష్ కుమారి, అమరావతి, లక్ష్మీబాయి, పద్మావతి, సుజాత, అఫ్రీన్ భాను లను ఉపాధ్యాయుడు పద్మనాభ రెడ్డి, సురేష్ బాబు, తాహిర్ వలి, ఇర్ఫాన్ కౌసర్, ముబా రక్ , ఓబులేసు బాబు , నాగార్జున విద్యార్థులు ఘనంగా సత్కరించా రు.

# కలుషిత ఆహారం తిని 32 గొర్రెల మృతి

నల్లమాడ, మేజర్ న్యూస్ :నల్లమాడ మండల కేంద్రంలోని హమాలీ కాలనీలో ఉన్న రామ కృష్ణ అనే గొర్రెల కాప రికి సంబంధించిన విష ఆహారము తిని మృ త్య వాత పడినట్లు బాధితుడు కన్నీటి పర్యంతమయ్యారు. ఆదివారం మధ్యా హ్నం కొండిగాని గుట్ట సమీ పంలో వెలిసి న అక్క దేవతల గుడి వద్ద మహాశివరాత్రి



పండు గను పురస్కరించు కుని భక్తులు అక్కడ అన్నదాన కార్యక్రమా లు నిర్వహించారు. ఆరోజు మిగిలిన అన్న ముతోపాటు కూరలు ఇతరత్రాలన్నీ అక్కడ నే పడవేసి వెళ్లిపో వడం జరిగింది. అయి తే ఆది గమనించని రైతు రామకృష్ణ ఓ చెట్టు చాటున ఎండ తీవ్రతకు ఉన్నట్లు జీవాలు ఆ ప్రాంతానికి వెళ్లి అన్నం గొర్రెలు తినడం తో కడుపుబ్బ రమై అక్కడకక్కడనే కొన్ని మృత్యువాత పడగా ఇంటి వద్ద మరికొన్ని మృత్యు వాత పడినట్లు జీవాల యజమాని బోరుమం టున్నారు. 32 గొర్రెలు ఒకసారి కళ్ళముందు మృతి చెందడంతో యజమాని కుటుంబం తీవ్ర ద్రిగ్రాతికి లోనైన ట్లు పలువురు చూసిన వారు పేర్కొంటు న్నారు. దాతలు, ప్రభు త్వం బాధిత రైతును ఆదుకొని ఆ కుటుం బానికి అండగా నిలవాలని కాలనీవా సులు వేడుకుంటు న్నారు.

# మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమం..

అగలి మేజర్ న్యూస్: మండల పరిధిలోని పి. బ్యా డిగె ర,హెచ్ డి హ ళ్ళి పంచాయ తీలలోని వివిధ గ్రామాలలో సోమవారం ఇంటింటికి వెళ్లి మేము సిద్ధం మా బూత్ సిద్ధం అనే కార్యక్రమలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, వాలంటీర్లు,గృహ సారథులు కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులతో పాటు సమస్యలను కూడా వారితో



స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల అధ్యక్షుడు స్టూడియో శ్రీనివాస్ లు మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మన వాలంటీర్లు, గృహసారతుల బాధ్యత అని చెప్పారు.వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి ఈర లక్కప్పను గెలిపించడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహేంద్ర, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బోజే గౌడ,జెసిఎస్ కన్వీనర్స్ 2 శివన్న, న సీర్ సాబ్,వినయ్, టీచర్ హనుమంతరాయప్ప, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు గొంతువాపు వ్యాధి పరీక్షలు

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని మధు డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మరియు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గొంతు వాపు వ్యాధి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ గాయత్రి తెలిపారు.మొత్తం 90 మందికి ఈ పరీక్షలు నిర్వహించామని పిహెచ్ఎన్ లక్ష్మీదేవి తెలిపారు. ఇందులో తొమ్మిది మంది విద్యార్థులకు యూరిన్ పరీక్షలు నిర్వహించమని, మరియు 18 మంది పిల్లల ఇంటి వద్దకు వెళ్లి ఉప్పును పరీక్షించడానికి తీసుకొచ్చామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలోపీహెచ్ఎన్ లక్ష్మీదేవి, సరస్వతి ఏఎన్ఎం మమత ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



# మాతా శిశు మరణాలు జరగకూడదు : వైద్యాధికారి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మాతృ మరణాల రేటు పైనే ఏ దేశ ప్రగతి అయినా ఆధారపడి ఉంటుందని, ఈ మరణాల రేటు ను కనిష్ఠ స్థాయి కి తీసుకు రా కలిగినప్పుడే ఏ తల్లీ జన్మనిస్తూ, ఏ బిడ్డా జన్మిస్తూ మరణిం చరని వైద్యధికారి డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. సోమ వారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భవ తులకు ఉద్దేశిం చబడిన నెలవారీ నిర్వహించే ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృ వందనా అభియాన్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భం గా గర్భవతులను ఉద్దే శించి ఆయన ప్రసం గిస్తూ ఆరోగ్య అంశాల పట్ల అవగాహన ఏర్పా రచుకొని వైద్యుల సూచనలు, సలహాలు, జాగ్రత్తలు పాటిస్తూ సురక్షిత కాన్పు ద్వారా ఆరోగ్యవంత మైన బిడ్డలను సంతానం గా పొందాలని, ఈ ప్రక్రియ లోభాగంగా గర్భం దాల్చిన సమయం మొదలు కాన్పు వరకు అనగా ముందస్తు ప్రమాద సాంకేతాల లక్షణాల గుర్తింపు, రక్తహీనత నివారణ, పోషకా హారా సమతు ల్యత, సకాలంలో టీకా లు పొందటం, ముంద స్తు కాన్పు ఆసుపత్రి గుర్తింపు, తరలింపు, సురక్షిత కాన్పు మొద లైన అంశాలాన్నిటిలో జాగ్రత్తలు తీసుకోవా లని సూచించారు. కదిరి రోటరీ క్లబ్ ప్రతి నిధి ప్రవంతి మాట్లాడుతూ ప్రతి నెలా గర్భవతులకు తమ రోటరీ క్లబ్ సంస్థ తరపున పోషకవిలువ లతో కూడిన ఆహారం



అందిస్తూ తమ వంతు కృషిగా ఆరోగ్య కర సమాజం ఏర్పాటు లో ముఖ్యభూమిక, భాగ స్వామ్యం కల్పించి నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కాగా ప్రతినెలా గర్భవతు లకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తుండటం పట్ల వారి సేవా నిరతి ని వైద్యసిబ్బంది అభినందిస్తూ కృతజ్ఞ తలు వ్యక్తం చేశారు. కార్యక్రమానికి 67 మం ది గర్భవతులు హాజ రు కాగా 21 మంది ని హై రిస్క్ వారు గా గుర్తించి ప్రత్యేక చికిత్స, రెఫరెల్, 13 మంది కి ఉచిత స్కానింగ్ సిఫార సు, ఉచిత మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య, ఆశ కార్యక ర్తలు, రోటరీక్లబ్ ప్రతినిధులు నిహాల్, పృధ్వీరాజ్, అశ్విని పాల్గొన్నారు.

# మీ భవిష్యత్తు కోసం.. కందికుంటను గెలిపించండి

**– ప్రజా సమస్యలు, నియోజకవర్గంపై పట్టున్న నేత కందికుంట**

**– ఇంటింటా ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోదాదేవి**

**కదిరి, మేజర్న్యూస్ :** గత ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేసి రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టారని, మళ్లీ ఆ తప్పు చేయకుండా తెలుగుదేశం పార్టీని గెలిపిచా లని, తెదేపా గెలుపుతో మీ ఉజ్వల భవిష్యత్తుకు తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కృషి చేస్తారని కందికుంట యశోదాదేవి పేర్కొన్నారు. సోమవారం కదిరి పట్టణంలో 11 వార్డు నందు కందికుంట యశోదాదేవి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికి వెళ్లిన కంది కుంట యశోదాదేవి ప్రజలను ఆత్మీయ అనురాగాలతో పలుకరిస్తూ.. వచ్చే ఎన్నికలలో తెదేపా సైకిల్ గుర్తుకు ఓటు వేసి కదిరి ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగానే చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో ముద్రించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కదిరి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు తెలిసిన నేత, ప్రజలు ఏం చేస్తే అభివృద్ధి సాధిస్తారన్న ఆలోచనలు కలిగిన నాయ కుడు కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. గత 20 ఏళ్లు మీ మధ్య,



మీ సమస్యలపై గళం విప్పే నాయకుడని, ఆయనను వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీ గెలిపించాలని కోరారు. కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే అయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. మీరు వేసే ఓటు మీ భవిష్యత్తు, మీ పిల్లల భవిష్యత్తును దృష్టి పెట్టుకొని ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో షేక్ బాబ్‌జాన్, ఆయూబ్, ఎంఎన్ ఖతాబ్, కాటం మనోజ్, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హస్తకళలపై ఎగ్జిబిషన్

కదిరి, మేజర్ న్యూస్ : శుభయశ్రీ శారీ ప్రొ డ్యూ సర్ కంపెనీ ఆధ్వ ర్యంలో హస్తకళల అభివృ ద్ధి కమీషనర్ సౌజ న్యంతో పుట్ట పర్తిలో ఆర్.వి.జానకిరామయ్య కల్యాణ మం డపం లో హస్తకళల ఎగ్జిబిషన్ మునిసిపల్ కమీషనర్ అంజ య్య ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన కంపెనీ చైర్ పర్సన్ పి.యశోద మాట్లాడు తూ10 రోజులపాటూ జరగనున్న ఈ ఎగ్జిబి షన్ ను పుట్టపర్తి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఎక్జిబిషన్ లో హ్యాం డ్ బ్లాక్ చీరలు, బ్యాగు లు, లెథర్ పప్పెట్ గృహాలంకార సామాగ్రి, పేపర్ క్రాఫ్ట్, ఇమిటేషన్ జెవెలరి, చేనేత వస్త్రా లు మొదలగు అనేక హస్తకళాకృతులు లభిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా హస్తకళల బోర్డ్ మాజీ సభ్యుడు వి.యస్.రెడ్డి, ప్రముఖ డిజైనర్ యస్. రాజేశ్, ప్రముఖవైద్యులు గోపాల్ రెడ్డి, స్టేట్ అవార్డ్ గ్రహీతలు తిరుపాల్, యస్.కు ళ్లాయప్ప, పట్టణ ప్రముఖులు రామ య్య, రామచంద్రా రెడ్డి, తిప్పన్న హస్తకళా కారులు, బాల బ్రహ్మం, ఆలి, శశి, శంకర్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# రేపు ఇంటింటా ఎన్నికల ప్రచారం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బాలేపల్లితాండా,పి.కొత్త పల్లి పంచాయితీల లో బుధవారం ఉద యం 7గంటలకు వైఎస్సార్సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారు. మండ లప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు,గృహ సారథులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమం ను జయ ప్రదం చేయాల ని మండల కన్వీనర్ హైదర్వలి, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, ఎంపీటిసి మాధవీలత, సర్పంచ్ సోనాళ్ళమ్మ, లు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైలు కింద పడి వృద్ధుడు మృతి

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని యర్రబల్లి సమీపంలో రైలు కిందపడి వృద్ధు డు ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీ సులు, కుటుంబ సభ్య లు తెలిపిన వివరాల మేరకు.. కదిరి లోని గాంధీ నగర్ కు చెందిన తమల పాకుల వ్యాపా రస్తుడు పి.హైదర వ్వలి(62) జీవితం పై విరక్తి కలగడంతో ఆత్మ హత్య కు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నా రని ఎస్ఐ రహీమ్ తెలిపారు.కేసు నమోదు చేసి, పోస్టు మార్టం నిమిత్తం శవాన్ని కదిరి ప్రభుత్వాసుపత్రి కి తరలించారు.

# లోకేష్‌ను కలిసిన కాటప్పగారి రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అనంతపు రంలోని పివికెకే కాలేజీలో శంఖారావం సభా ప్రాం గణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు.



# 13వ తేదీలోపు పూర్తయిన భవనాలను ప్రారంభించండి : కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీ లోపు పూర్తయిన ప్రాథమిక భవనాలను ఆయా మండల ప్రత్యేక అధికారులు స్థానిక ఎమ్మెల్యే అనుమతితో ప్రారంభించాలని సత్య సాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో రైతు భరోసా కేంద్రాలు 40, గ్రామ సచివాలయాలు42, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ 12 భవనాలు మొత్తం 94 భవనాలు ఉన్నాయని, వాటికి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. లేనిచో వాటిని స్వాధీన పరుచు కోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎన్నికలకు సంబంధించిన క్లైమేలన్నీ రేపటి లోపల పూర్తిచేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నియోజకవర్గ ఎన్నికల అధికారులను ఆదేశించారు. ధర్మవరం డివిజన్‌లో అధిక సంఖ్యలో క్లైములు ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మున్సిపాలిటీ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన వినుతలను ఎండార్స్మెంట్ చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో ఎన్నికల కోడ్ రానున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్ కు సంబందించిన ఫోటోలను అన్ని కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించడంలో సహకారం అందించాలన్నారు. ఆయా ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక పాత్ర పోషించాలని తెలిపారు. ర్యాంప్ స్కీం కింద చేపట్టిన ఎంఎస్ఎంఇ సర్వేను వేగవంతం చేయాలని,మూడు రోజుల్లో ప్రగతి కనబరచాలన్నారు. జిల్లాలో తయారీ, సేవ ,వాణిజ్యం, రంగాలకు సంబంధించి 60 వేల సర్వీసులకు సంబంధించి సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ ఫామ్ లోనికి తీసుకొని ఎంఎస్ఎంఈ ని అనుసంధానం చేయించాలని అన్నారు. జిల్లాలో ఇటీవల చేపట్టిన ఈ సర్వేలో భాగంగా ఇంతవరకు 3000 పూర్తయిందని, మిగిలిన సర్వే ప్రక్రియను మూడు రోజులలో గణనీయమైన ప్రగతి లోకి తీసుకొనిరావాలన్నారు. ఈ విషయంలో పంచాయతీరాజ్ ఎస్ఇ, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఇ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్‌తో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఇంజనీరింగ్ అసిస్టెంట్ల , ఎపిఈపిడి సిఎల్ ఎనర్జీ సెక్రటరీల సేవలను వినియోగించుకొని సర్వే పురోగతి బాట పట్టించాలన్నారు. అందరికీ ఇళ్లకు సంబంధించి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆఫీస్ కుమార్, డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ అధికారి శివారెడ్డి, డిపిఓ విజయ్ కుమార్ లు ప్రజల నుంచి స్పందనలో 165 ఫిర్యాదులను స్వీకరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

# "ఫ్యాన్"కు ఓటు వేద్దాం... సంక్షేమ పాలనను కొనసాగించుకుందాం

**– శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు – పాల్గొన్న జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు తాడిపత్రి రమేష్ రెడ్డి, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివా రెడ్డి**



**బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఇంటికీ, కుల, మత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పథకాలు ఇలానే కొనసాగలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ "ఫ్యాన్" గుర్తు కు ఓటు వేయాలని వీరాంజనేయులు, శంకర్ నారాయణ పిలుపునిచ్చారు.నార్పల మండలం మద్దలపల్లి, నాయనపల్లి, వెంకటాంపల్లి, గడ్డంనాగేపల్లి, నడిమిదొడ్డి, కేశేపల్లి, కురగానిపల్లి, కర్ణపుడికి, పులసలనూతల, బొందలవాడ, నిలువురాయి, చామలూరు గ్రామాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి వారు పర్యటించారు. మద్దలపల్లిలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశే ఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. గ్రామాల్లో స్థానికులు ఘన స్వాగతం పలికా రు. వైఎస్సార్సీపీ నాయకులను ఇంటింటికీ వెళ్లి పలకరిస్తూ, ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, జగనన్న ప్రభుత్వంలో మేలుని వివరించారు. రానున్న ఎన్నికల్లో "ఫ్యాన్" గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జగనన్న ముఖ్యమంత్రి అవ్వడం కోసం వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. సంక్షేమ పథకాల అమలులో వైయస్సార్సీపీ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగుతోందన్నారు. నియోజకవర్గంలో మునుపెన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపిన ఘనత వైఎస్సార్సీపీకి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో జగనన్న పై గెలిచే ధైర్యం లేక రకరకాల పార్టీలతో పొత్తు పెట్టుకుని తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని వారిని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. జగనన్న ప్రభుత్వ పాలన ఎలా ఉంది అని ప్రజలను అడిగినప్పుడు మళ్ళీ వచ్చేది జగనన్న ప్రభుత్వమని, ఓటు "ఫ్యాన్" గుర్తుకు వేస్తామని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. 2019 లో వచ్చిన మెజారిటీ కంటే ఎక్కువగా రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నీలం భాస్కర్, నార్పల ఎంపీపీ నాగేశ్వరావు, వైస్సార్సీపీ మండల ఇంచార్జ్‌లు ఆలూరు రమణారెడ్డి, రఘునాథ్ రెడ్డి, చేదుళ్ల సర్పంచ్ శ్రీనివాస రెడ్డి, చికెన్ నారాయణ స్వామి, బైపు రెడ్డి, రాంమోహన్, వరికూటి కాట మయ్య ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



# స్పందన పిటీషన్లకు ప్రాధాన్యతగా పరిష్కారం చూపండి

**– ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సోమవారం నిర్వహించిన " స్పందన " కార్యక్రమానికి , గ్రామ సచివాలయాల ద్వారా( జూమ్ ద్వారా) కలిపి మొత్తం 104 పిటీషన్లు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి విచ్చేసిన ప్రతీ పిటీషనర్ తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి స్పందన పిటీషన్లకు పరిష్కారం చూపాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో దిశ డీఎస్పీ ఎం.ఆంథోనప్ప, ఎస్బీ సి.ఐ ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలోని మసీదుల వద్ద పారిశుధ్యంపై దృష్టి సారించండి

**– నగర మేయర్ మహమ్మద్ వసీం**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మొదలు కానున్న నేపథ్యంలో నగరంలోని అన్ని మసీదుల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని నగర మేయర్ మహమ్మద్ వసీం అధికారులను ఆదేశించారు.రంజాన్ మాసం ప్రారంభ నేపద్యంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి తన ఛాంబర్ లో శ్యానిటేషన్, ఇంజనీరింగ్, ఎలక్ట్రిక్ విభాగం సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ అన్ని మసీదుల వద్ద ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య మెరుగునకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మసీదులతోపాటు పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలని సూచించారు. అదే విధంగా ఈద్గా మైదానంతోపాటు స్మశానవాటికలలో ముళ్ళపొదలు, చెత్తా చెదారం తొలగింపు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా రంజాన్ పండుగ రోజు ఈద్గా మైదానంలో నీటి వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు , కార్పొరేటర్లు సైఫుల్లా బెగ్,ఇషాక్, అబూ సాలేహా, అనిల్ కుమార్ రెడ్డి, వెంకట రమణ, కో అప్షన్ సభ్యులు శంశుద్దున్,,నాయకులు , దాదు, గంగాధర్ ,కార్యదర్శి సంగం శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రేంజ్ ఆఫీస్ మేనేజర్‌కు ఘనంగా వీడ్కోలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం రేంజ్ డిఐజి ఆఫీసులో మేనేజర్ గా పని చేస్తున్న మాధవి ఏ ఏ ఓ గా పదోన్నతి పొంది ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ కర్నూలుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెను సోమవారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి తన ఛాంబర్ లో ఘనంగా సన్మానించి భవిష్యత్తులో మరెన్నో పదోన్నతులు పొంది తన విధుల పట్ల అంకిత భావం కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.



# సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లండి

**-టీడీపీ విజయానికి కృషిచేయండి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** టీడీపీ అదినేత ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఇంటింటికి తీసుకెళ్లి వాటి వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు వచ్చేఎన్నికలలో టీడీపీ విజయానికి కృషిచేయాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు సోమవారం శంఖారావం- బాబు సూపర్సిక్స్ క్యాలెండర్లను కార్యకర్తలకు ఆయన పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఐ టి డి పి నాయకుడు అనిల్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వార్డుల్లో ప్రజలకు తెలియజేయాలనీ స్థానిక కార్యకర్తలకు సూచించారు. గత టీడీపీ హయాంలో అందజేసిన పథకాలతో పాటు ఈ సూపర్సిక్స్ పథకాలను కూడా అందజేయడంజరుగుతుందన్నారు. ఎన్నికలకుసమయం దగ్గర పడుతోందని కార్యకర్తలందరు ఇంటింటికి పథకాలపై క్షున్నంగా వివరించి చంద్రబాబును సీఎంగా పరిటాల పరిటాల శ్రీరామ్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవడానికి కృషిచేయాలన్నారు. కార్యకర్తలంతా ఈ ఒక్క 40 రోజులు పూర్తిగా పార్టీ కోసం కేటాయించాలని వారు కోరారు. ప్రతి ఇంటికి వెళ్లినప్పుడు ఆ ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు ఒక్కొక్కరికి ఎంత మేర సూపర్ సిక్స్ పథకాల ద్వారా పొందుతారో వివరించి వాటిని నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమనేని ప్రసాద్ నాయుడు, మాదవరెడ్డి, గోసలశ్రీరాములు, తొగటఅనిల్, చీమలరామాంజి, గంగాద్రి, పవన్ కుమార్, వీరయ్య, చీమలసందీప్, క్లస్టర్ రామాంజి, బాబు, అమర్నాథ్ చౌదరి,రవి, నాగమణి, రక్షిత, రాజేశ్వరి, బాను పాల్గొన్నారు.

# ఎస్బిఐ ప్రధాన శాఖలో సిఐటియు ధర్నా



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నందు సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించారు. పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న ఎస్బిఐ బ్యాంకు 12008 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగిందని ఇందులో6,465 కోట్లు అనగా 55 శాతం బిజెపికి సంబంధించిన డిపాజిట్లు, కాంగ్రెస్కు సంబంధించి 1,135 కోట్లు అనగా 95 శాతం, తృణమూల్ కాంగ్రెస్కు 1,096 కోట్లు ఎన్నికల బాండ్లు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. కానీ నేటికీ వివరాలు సమీర్పించలేదని మండిపడ్డారు. ఇది పూర్తిగా కోర్టు ధిక్కారమే అవుతుందని తెలిపారు. ఎస్బిఐలో 44 కోట్లు ఖాతాలు కలిగి ఉన్నాయని, 66000 ఏటీఎంలు కలిగిన పూర్తిగా కంప్యూటర్స్ కలిగిన సంస్థ సుప్రీం కోర్ట్ అడిగిన సమాచారం ఇవ్వకపోవడం విచారకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, సీనియర్ నాయకులు ఎస్బైచ్ భాష, ఆదినారాయణ, మారుతి, నామాల నాగార్జున, బత్తల కదిరప్ప, వెంకటస్వామి, నరసింహారెడ్డి, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైఎస్ జగన్ తప్ప ఎవరు సీఎం కాలేరు

**రెడ్ బుక్ భయపెట్టడానికి**
**-ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ జగన్ తప్ప ఎవరు సీఎం అయ్యే అవకాశం లేరు అని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం అన్నారు. అధికారంలోకి రావాలన్న టీడీపీ కల కలలాగే మిగిలిపోతుంది అని విమర్శించారు. రెడ్ బుక్ అనేది కేవలం భయపెట్టాడానికే ఇదంతా చెబుతున్నారు అని విమర్శలు గుప్పించారు.టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రెడ్ బుక్ పై తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్పందించారు. గతంలో యువగళం పేరుతో తాడిపత్రికి వచ్చి తనపై నిరాధారమైన ఆరోపణలు చేశాడు అన్నారు. లోకేష్ మరలా లోకేష్ శంఖారావం పేరుతో మళ్లీ తాడిపత్రికి వస్తున్నాడు అని ఆయన తెలిపారు. అలాగే అధికారంలోకి వస్తే ఏమి చేయబోతున్నామో చెప్పాలి అన్నారు. గతంలో చేసిన అభివృద్ధి గురించి చెప్పాలి అన్నారు. రెడ్ బుక్ లో ఏమీ రాసుకోవడం లేదు అని అన్నీ ఖాళీ పేపర్లే అన్నారు. అసలు అధికారంలోకి వస్తే కదా రెడ్ బుక్ గురించి మాట్లాడేదీ అన్నారు. తన కొడుకు మంత్రి పదవి కోసమే జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై కేసులు పెట్టించుకుంటున్నాడు అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విమర్శించారు.

## అధిక మొత్తములో ప్లాటు డబ్బులు

# వసూలు చేయడం దారుణం

**- భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గంటపార రంగనాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి మాన్యం ద్వారా భావన నిర్మాణ కార్మికుల కొరకు 840 ప్లాట్లను కార్మికుల కోసం వేయడం జరిగిందని ఇందులో 700 ప్లాట్ లను లక్కీ డ్రిప్ ద్వారా భవన కార్మికులకు అందజేయడం జరిగిందని, దీంతో అధికంగా డబ్బులు ముఖ్య నాయకులు వసూలు చేయడం దారుణమని భావన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షులు గంటపార రంగనాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం 140 ప్లాట్లను ఇప్పుడు కూడా ముఖ్య నాయకుల చేతిలో ఉన్నాయని, ప్లాట్ రిజిస్ట్రేషన్ కొరకు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వారు వాపోయారు. గతంలో కార్మికులకు ఇచ్చిన ప్లాట్లను వారి అవసరము కొరకు అమ్ముకోగా నేడు ప్లాట్లను కొన్న వారితో కూడా రిజిస్ట్రేషన్ ఖర్చులు కొరకు డబ్బులు వసూలు చేయడం దారుణం కాదా అని వారు ప్రశ్నించారు. కావున సంబంధిత అధికారులు వీటిపై విచారణ జరిపి భవన కార్మికుల కు న్యాయం చేయాలని వారు తెలిపారు.

## దర్శనమిచ్చిన

# రంజాన్ నెలవంక

**-నెలవంకను చూసిన నగర మేయర్, ముస్లిం మతపెద్దలు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలవంక సోమవారం రాత్రి దర్శనమిచ్చింది. నెలవంకను దర్శించుకునేందుకు నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న ఈద్గా మసీదు వద్ద ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. నెలవంకను దర్శించుకున్న అనంతరం ముస్లిం మత పెద్దలు మైనార్టీలకు నగరం మేయర్ మొహమ్మద్ వసీం సలీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ ఎంతో భక్తి శ్రద్దలతో మాసాన్ని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అల్లా సూచించిన మార్గంలో నడిచి మొహమ్మద్ ప్రవక్త అనుసరనీయమైన మార్గాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నమాజులు చదవడం, రోజాను ఆచరించడం, జక్కాత్ ను అందించడం, పుణ్య కార్యాల వైపు పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొంటారని తెలియజేశారు. ఈ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యం యొక్క పుణ్యఫలం రెట్టింపుగా వస్తుందని తెలియజేశారు. అదేవిధంగా దానధర్మాలు కూడా పెద్ద సంఖ్యలో చేయడం ఆనవాయితీ అని తెలియజేశారు. కార్పొరేటర్లు సైపుల్ల బెగ్, ఇస్సాక్ మదని, కో ఆప్షన్ సభ్యుడు సంషుద్దీన్, వైయస్సార్ సిపి నాయకులు ఖాజా ఏ1 రఫీ శేక్షావలి ఇమ్రాన్తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ కూటమి డిమాండ్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లో తీవ్ర వర్షాభావం నెలకొనడంతో రైతులు సాగుచేసిన పంటలు చేతికి రాక పూర్తిస్థాయిలో నష్టపోయారని, వారిని ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ఉరవకొండ ఇంచార్జ్ పొడపాటి రామానాయుడు, నాయకులు వై మధుసూదన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్ విమర్శించారు. సోమవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద వారు కాంగ్రెస్ కూటమి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం అన్నదాతలను గాలికి వదిలేసినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారిని నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలు ప్రజాక్షేత్రంలో మనుగడ సాధించిన దాఖలాలు లేవని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు. నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంబంధిత వినతిపత్రాన్ని తహాశీల్దారు శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వడ్ల ఆంజనేయులు, పార్టీ బీసీ విభాగం నాయకులు రేగాటి చెన్నప్ప, ప్రధాన కార్యదర్శి సోనియా సీన, జిల్లా మైనార్టీ విభాగం నాయకులు అబ్బాస్, డిసిసి కార్యదర్శి ఇంద్రావతి ఓబులేసు, వజ్రకరూర్ మండల పార్టీ అధ్యక్షులు పందికుంట శ్రీకాంత్ వర్మ, పట్టణ అధ్యక్షులు సుధాకర్, నాయకులు బ్యాళ్ళ ప్రసాద్, ఖాన్, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నాయకులు చెన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

**- డాక్టర్ పుష్పలత**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్. పుష్పలత పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గోట్లురు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నేషనల్ అయోడిన్ డిజార్డర్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో గల పిల్లలకు అయోడిన్ లోపం వల్ల కలిగే వాటిపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం డాక్టర్ పుష్పలత, డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ అల సట, బలహీనత, బరువు పెరగడం అసహనం లాంటి సమస్యలు వస్తాయని వారు తెలియజేశారు. అయోడిన్ ఉప్పు ప్రతి ఇంటిలోనూ వాడాలని, వాడితే కలుగు లాభాలను కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భాస్కర్ రెడ్డి, సిహెచ్ఓ కళావతి, హెల్త్ సూపర్వైజర్ రాజశేఖర్ రెడ్డి, ఏఎన్ఎం నీరజాక్షి, శ్యామల, ఎంఎల్ హెచ్పి అఖిల, అశ్విని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీలను ఏకం చేసి టిడిపి గెలుపుకు కృషి చెయ్

**- డాక్టర్ ఉమర్ తో యువ నేత లోకేష్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ కుమా రుదు డాక్టర్ ఉమర్ సోమవారం మర్యాదపూర్వకంగా తెదేపా యువ నేత నారా లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా లోకేష్ ఉమర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ.. దూదేకుల కులస్తులను ఐక్యం చేసి తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి జరిగే మంచిని, అభివృద్ధిని తెలియజేసెలా చైతన్య నింపాలంటూ సూచించారు. రాయలసీమ మొత్తంగా తిరిగి అందరిని ఒక తాటిపైకి తేవాలని, దూదేకు కులస్తులు మొత్తం తెలుగుదేశంకు అండగా నిలిచేలా నీ వంతు కృషి చేయాలని ఉమర్ కు లోకేష్ సూచించారు. పార్టీ అధికారంలోకి రాగానే మీ సేవలను గుర్తించి పదవులతో మంచి ప్రాధాన్యత కల్పిస్తామని భరోసా ఇచ్చారు. లోకేష్ హామీకి ఉమర్, ఉమర్ అభిమానులు, దూదేకుల కుల నాయకులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించాలి

-ఎస్‌బిఐ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఈనెల 6లోపు ఎన్నికల బాండ్ల వివరాలను ప్రకటించకపోవడంపై సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయి నగర్ ఎస్ బి ఐ బ్రాంచ్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జి. ఓబులు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల వ్యవస్థను మరింత భ్రష్టు పట్టించిందని విమర్శించారు. 2017లో ఎన్నికల బాండ్ల వ్యవస్థను ప్రవేశపెట్టి వేల కోట్ల రూపాయలను అక్రమంగా తమ ఖాతాలోకి వేసుకుందని విమర్శించారు. విశ్వసనీయత, పారదర్శకత గురించి మాట్లాడే బిజెపి నాయకులు ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు తీర్పుపై ఇప్పటివరకు స్పందించకపోవడం దాని మోసకారి వైఖరికి నిదర్శనం అన్నారు. ఎన్నికల బండ్లు ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదమని సిపిఎం సుప్రీంకోర్టులో ఫిర్యాదు చేసిందని దాని ఫలితంగా గత ఫిబ్రవరి నెలలో తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. రాజ్యాంగ విరుద్ధమైన ఎన్నికల బాండ్లను తక్షణమే రద్దు చేయాలని మార్చి ఆరో తేదీ లోపు ఈ బాండ్లు కొనుగోలు చేసిన వారి వివరాలు అందించాలని డిమాండ్ చేశారు. మార్చి 13వ తేదీ నాటికి ఏ ఏ పార్టీకి ఎంత మొత్తంలో ఈ బాండ్లు అందాయో ఆన్లైన్లో ఉంచాలని ఎన్నికల సంఘాన్ని ఈ తీర్పులో సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. అయితే ఆ తీర్పును అమలు చేయకుండా జూన్ 30 వరకు తనకు సమయం కావాలని ఎస్బిఐ ద్వారా కోర్టు లో పిటిషన్ వేయించడం వెనక బిజెపి హస్తం ఉందని అన్నారు ఎన్నికల బాండ్ల వల్ల అత్యధికంగా లాభపడింది బిజెపి అన్నారు. ఈ వివరాలు బయటకు వస్తే ఎన్నికల ముందు తన నిజ స్వరూపం బట్టబయలవుతుందని బిజెపి భయపడుతుందదన్నారు. కార్పొరేట్ కంపెనీల నుండి వేల కోట్లను పొందిన బిజెపి దానికి ప్రతిఫలంగా దేశంలోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా వారికి అప్పగించిందన్నారు. ఈ రహస్యం వెలుగులోకి వస్తుందని తేలు కుట్టిన దొంగల్లాగా సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించకుండా ఉన్నారు అనేక రాష్ట్రాల్లో ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చివేయడం వెనక ఈ అక్రమ డబ్బు ప్రభావం ఉందని అన్నారు. అలాగే వేల కోట్ల రూపాయలను ఎన్నికల కోసం ఖర్చు పెట్టడం, ప్రత్యర్థి పార్టీలను భయపెట్టడం అందులోని నాయకులను కొనుగోలు చేయడం అక్రమంగా అధికారాన్ని అనుభవించడం బిజెపి నైజం అని తెలిపారు. ఎస్ బి ఐ ఉన్నతాధికారులు ఇప్పటికైనా సుప్రీంకోర్టు తీర్పు ను గౌరవించి ఎన్నికల బాండ్ల వివరాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఏం బాల రంగయ్య, నగర కార్యదర్శి వి రామిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ రెడ్డి ,న్యూ టౌన్ కార్యదర్శివర్గ సభ్యుడు ఇర్ఫాన్, ప్రకాష్, సురేష్, పోతులయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

# అభిమానుల మధ్య టిసి వరుణ్ జన్మదిన వేడుకలు



– భారీ సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన శ్రేణులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టి సి వరుణ్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం స్థానిక రాంనగర్ స్వగృహం వద్ద కార్యకర్తల కోలాహలం కనిపించింది. వరుణ్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చారు. పుష్పగుచ్చాలు పూల మొక్కలు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు హుస్సేన్ తదితరుల ఆధ్వర్యంలో క్రేన్ ద్వారా భారీ గజమాలవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. టిసి వరుణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేయడంతో ఆ ప్రాంగణమంతా మార్మోగింది. అనంతరం భారీ కేక్ కట్ చేసిన వరుణ్ కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో జిల్లా నగర కమిటీ సభ్యులు, నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలలో అక్రమ వసూళ్లు ఆపాలి

– ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గోవింద నాయక్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈనెల 18 నుంచి జరగనున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలలో విద్యార్థుల నుండి రూ. 12,000 నుంచి రూ. 15 వేల రూపాయలు వసూలు చేయడానికి ఆపాలని ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ గోవింద నాయక్ కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయి స్వామి మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరం ఈనెల 18 నుంచి జరుగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ పరీక్షలలో విద్యార్థులను పాస్ చేపిస్తామని ఒక విద్యార్థి నుంచి 12 వేల నుంచి 15 వేల రూపాయలు వరకు వసూలు చేశారన్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రాంతంలో కళ్యాణ్ దుర్గం రాయదుర్గం కనేకల్ మండలాలకు సంబంధించిన విద్యార్థులు 750 మందికి పైగా రాయదుర్గం కేంద్రంగా పరీక్షలు రాస్తున్నారు. రెండు రోజుల క్రితం హాల్ టికెట్లు రావడంతో ప్రతి విద్యార్థికి ఫోన్ చేసి పరీక్షలలో మెయింటెనెన్స్ కోసం ఒక విద్యార్థి రూ.650 నుంచి రూ.1000 వరకు చేస్తున్నారన్నారు. తక్షణమే దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వానిబంధనల ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు ఏదైతే ఉందో దాన్ని మాత్రమే కట్టించుకొని మిగతా ఫీజు విద్యార్థులకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ ఒక విద్యార్థితో కూడా మెయింటెనెన్స్ ఫీజు వసూలు చేయకుండా హాల్ టికెట్లు ఇవ్వాలని పేర్కొన్నారు. ఏ ఒక విద్యార్థితో డబ్బులు వసూలు చేశామని మా దృష్టికి వస్తే ఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు హరికృష్ణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా..



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కరి దాసనపల్లి గ్రామంలో గ్రామ వాలంటీర్ దొడ్డే గౌడ సోమవారం గడపగడపకు సంక్షేమం కార్యక్రమంలో భాగంగా చెప్పాడంటే చేస్తాడు అంతే అనే కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ క్రమంలో మంజునాథ్ భార్య సుజాత కుటుంబానికి ఐదేళ్ల జగనన్న ప్రభుత్వంలో రూ.8.17 లక్షల రూపాయలను లబ్ధి పొందినట్లు వాలంటీర్ దొడ్డే గౌడ తెలిపాడు. దీంతో సుజాత తమ కుటుంబానికి రూ.8 లక్షల రూపాయలు మంజూరై లబ్ధి పొందడంతో, ఎంతో సంతోషంగా ఉందని వైయస్ జగన్ కు మేము జీవితాంతం రుణపడి ఉంటామని భార్యాభర్తలు సుజాత మంజునాథులు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న నిలబెట్టిన ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్పకి తమ ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకుంటామని భార్య భర్తలు తెలిపారు. కులం చూడం మతం చూడం ప్రాంతం చూడం చివరికి పార్టీని కూడా చూడడం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తాం ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తరచూ చెప్పే మాట ఇది రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుంచి దీన్ని పకడ్బందీగా అమలు చేస్తూ వస్తున్నారా ఆయన. అమ్మ ఒడి విద్యా దీవెన వైయస్సార్ ఆసరా వైయస్సార్ చేయూత పేదలందరికీ ఇళు వంటి సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుడు ఏ పార్టీ అని చూడట్లేదని వారు అన్నారు.

# చంద్రబాబు చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసిన తెలుగు తమ్ముళ్లు



**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా వుంటున్న జానాభాలో అత్యధిక జనాభ శాతం కలిగి టిడిపికి వెన్నంటే వుంటున్న వస్తున్న బిసిలకు అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ లు ఉజ్వల భవిష్యత్తు ప్రణాళిక దృష్ట్య చట్టబద్ధత కల్పించడంలో భాగంగా డిక్లరేషన్ చేయడాన్ని పురస్కరించు కొన్ని ఉమ్మడి పార్టీ శ్రేణులు అధినేత చిత్రపటానికి క్షీరాభిషేకం చేసారు. ఈసందర్భంగా రాష్ట్ర బీసీ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర కుంచిటి ఒక్కలిగ కార్పొరేషన్ కన్వీనర్ పాండురంగప్ప మీడియాతో మాట్లాడుతూ బిసి ఉమ్మడి డిక్లరేషన్ జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబునా యుడు , పవన్ కళ్యాణ్ డిక్లేర్ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. బీసీలపై గతంలో చాలా దౌర్జన్యాలు దాడులు జరిగాయని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండడం కోసం ప్రత్యేకమైన చట్టం ఉమ్మడి పార్టీల అధినే తలు తీసుకుని వస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే వెనుకబడిన కులాలకు 50 సంవత్స రాలకే పెన్షన్ అందించి ఆదుకోను న్నారని బావోద్వేగంతో పేర్కొన్నా రు. బీసీలపై పని కల్టుకొని దాడులకు పాలకులు పాల్పడ్డారో గుర్తుంచుకొని కలిసి కట్టుగా బీసీలందరూ శఫథం బూని వైఎస్సార్సీపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖా తంలో కలిపేయాలని పిలుపిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆయన తనయుడు ప్రస్తుత ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్,మాజీ ఎంపీపీలు అరుణ ఆదినారాయణ, అశ్వత్థామప్ప, మాజీ కన్వీనర్ రామాంజనేయులు,ఈశ్వరప్ప , క్రిష్టప్ప,నాగరాజు, రామన్న,కోట్ల రంగనాథ్, ఈశ్వర్ సాగర్, శివానంద, గంగాధర్ చెన్నయ్య, హేమంత్, ప్రభాకర్, నరసయ్య, జాజప్ప, రాజు హనుమాతరాయ, నరసే గౌడ్, పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా బెస్త ప్రసాద్

శింగనమల మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడిగా బెస్త ప్రసాద్ ను నియమించినట్లు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామ్ రెడ్డి సోమవారం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 12న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ఉదయం 9-30 ని.లకు నిర్వహిస్తున్నట్లు. వైయస్సార్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగనమల మత్స్య సంఘం కార్యదర్శి పాపారాయుడు. వైసీపీ యూత్ నాయకులు నవీన్ కుమార్. గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి. గురుగుంట్ల సర్పంచ్ వెంకట రాముడు, భాస్కర్ రెడ్డి. ఎల్ రాజు, భాస్కర్ యాదవ్. చింటూ, భాష, సాయి, గోపాల్ రెడ్డి, జగన్,మ ల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అనంతపురము, తాడిపత్రిలో శంఖారావం సభల దృశ్యమాలిక
























# మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు..

## మహిళా శక్తి అమోఘం

## మహిళల అభ్యున్నతికి అన్ని వర్గాలు కలిసి రావాలి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటున్నాము. అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కుల గురించి, మహిళల సమానత్వం... సాధికారత... సామాజిక మార్పుపై అవగాహనతో పాటు వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పలు సామాజిక సంస్థలు, వివిధ సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ రంగాలలో మహిళలు సాధించిన విజయాలను గుర్తించి వారిని గౌరవించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇంటా మరియు బయట మహిళలు ఎదుర్కొనే సమస్యలు, మహిళల పునరుత్పత్తి హక్కులు, మహిళలపై లైంగిక దోపిడీ లాంటి అనేక ఇతర సమస్యలు చర్చకు వస్తాయి.

### ప్రేమకు అనురాగమునకే కాదు..

శక్తికి ధైర్యానికి మహిళ ప్రతీక అంటారు.

1908 లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికులు నిర్వహించిన వీరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించారు.

1917లో మొదటి ప్రపంచ యుద్ధంలో రష్యా మహిళలు శాంతి ఉద్యమం చేపట్టారు... దీంతో రష్యా చక్రవర్తి నికోలాస్ తన పదవికి రాజీనామా చేశారు. మహిళలకు ఓటు హక్కు కూడా లభించింది ఈ ఉద్యమాల ఫలితమే 1975లో ఐక్యరాజ్యసమితి మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించింది.

మానవ హక్కుల ఉద్యమకారిణి నటి బేతా పాజినిఎక్ మహిళా దినోత్సవ అధికారిక గుర్తింపు కోసం ఎంతో కృషి చేశారు. ఆమె కృషి ఫలితమే 1994లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరిక గుర్తించి బిల్లుని రూపొందించారు.






ఉభయ తెలుగు రాష్ట్రాలలో 2022 మార్చి 8ని జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సెలవు ప్రకటించింది. ఒక అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి గుర్తింపు తెచ్చుకోవడానికి మనకు ఇన్ని సంవత్సరాలు పట్టింది మరి స్త్రీలు సాధికారిక పొందాలంటే... వారి ఆకాంక్షలను నెరవేర్చుకోవాలంటే... లింగ వివక్షత లేకుండా సమాజం వారిని ఆమోదించాలంటే... స్త్రీలకు కావలసింది ఆర్థిక స్వేచ్ఛ. ఆర్థిక స్వానంబన పొందాలంటే అక్షరాస్యత కలిగి ఉండాలి.ఇప్పుడు సమాజంలో ప్రతి బాలిక యువతి మహిళ అక్షరాస్యతలో అత్యంత స్థానంలో ఉన్నారు. స్వాతంత్రం వచ్చినప్పుడు 9% గా ఉన్న మహిళ అక్షరాస్యత ప్రస్తుతం 77% చేరుకుంది. ఇది మనము సాధించిన ఒక ఘన విజయం. స్త్రీ ఎంత ఆర్థిక సమృద్ధితో ఉంటే కుటుంబ సౌభాగ్యమే కాదు ఆ దేశ సౌభాగ్యం కూడా ఎంతో ప్రకాశిస్తుంది. మనము మెరుగైన ప్రపంచాన్ని రూపొందించుకోవాలన్నా, సమాజాన్ని మార్చాలన్న మనకు ఉన్న ఏకైక వేగవంతమైన మార్గం ఏమిటి అంటే చాలామంది చెప్పే మాట టెక్నాలజీ. టెక్నాలజీ కాదు ప్రపంచంలోని మహిళలందరినీ సమీకరించండి.. వాళ్లను హార్దికంగా ఆర్థికంగా ఎదగడానికి వెసులుబాటు కలిగించండి..... మన దేశ సమృద్ధి ఎంత అత్యున్నతమైన స్థానంలో ఉంటుందో ఊహించండి. ఈ సంవత్సరం 2024 అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ కూడా ఇదే లిమహిళల్లో పెట్టుబడి పెట్టండి... పురోగతిని వేగవంతం చేయండిలి. అందుకే అంటారు దేశ ప్రగతి మహిళా సాధికారత మీద ఆధారపడి ఉంది. మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సును ఊహించలేము అంటే అతిశయోక్తి కాదు. మహిళా సాధికారత సాధించడానికి.. ఆర్థికంగా మహిళలు బలోపేతం కావడానికి.. దేశ మహిళలు కీలక భూమిక పోషించడానికి.. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పాటు మన విధివిధానాలలో మార్పులు రావాలి మరియు సామాజిక చైతన్యం ఎంతో అవసరం. మహిళలు పురుషులపై అధికారం కలిగి ఉండాలి అని మేము కోరుకోవడం లేదు.. మహిళా శిరోమణులు లాగా మేము అత్యున్నతమ స్థాయికి చేరుకోవడానికి మగమహారాజు లాంటి మీ ప్రోత్సాహం మరియు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మాకు ఎంతో అవసరం అని చెప్పడానికి తాజా ఉదాహరణ మన భారత దేశంలో ఒకప్పుడు 1000 మంది పురుషులకు 900 మంది మహిళలు మాత్రమే ఉండే వాళ్ళు కానీ ఇప్పటి ఆర్థిక సర్వేల ప్రకారం ప్రతి 1,000 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారని వెల్లడయ్యింది... ఆడపిల్ల వద్దు అనుకున్న స్థాయి నుండి ఆడపిల్ల ముద్దు అనే స్థాయికి వచ్చాము అంటే మనము ఎంతో పురోగతిని సాధించినట్లే.

ప్రస్తుతం ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే అర్థం మారింది ఎందుకంటే ఉమెన్ ఎంపవర్మెంట్, జెండర్ ఈక్వాలిటీ అనేవి మనము సాధించాము ఇప్పుడు మనకు కావాల్సిందే ప్రోగ్రెస్. ఇప్పుడు మన మెడికల్ ఫ్యాటర్నిటీ నే తీసుకుందాము ఇప్పుడు మన మెడికల్ కాలేజస్ లో 200 సీడ్స్ తీసుకుంటే అందులో 3/4 మెంబర్స్ అమ్మాయిలే ఉంటున్నారు 1/4 మెంబర్స్ మాత్రమే అబ్బాయిలు ఉంటున్నారు. అండర్ గ్రాడ్యుయేట్స్ లెవెల్ లో 70% అమ్మాయిలు ఉంటే పీజీ లెవెల్ లో 80% వరకు అమ్మాయిలే కనిపిస్తున్నారు. మెడికల్ డిపార్ట్మెంట్ తర్వాత లేడీస్ ఎక్కువమంది కనిపిస్తున్న మరొక సెక్టార్ సివిల్ సెక్టార్. ఈరోజు చూసుకుంటే మన రాజమండ్రి కలెక్టర్ గారు కూడా ఉమెన్. గృహిణి గానే కాకుండా వ్యవసాయ మొదలుకొని దేశ సరిహద్దుల్లో రక్షణ వరకు అంతరిక్ష ప్రయోగాలలో విజయాలను సాధించే వరకు మహిళలు పోషిస్తున్న పాత్ర గణనీయమైనది. అటువంటి మహిళలను గుర్తిస్తూ జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. ప్రతి ఒక్కరికి స్ఫూర్తినివ్వడమే కాకుండా వారు సాధించాల్సిన విజయాలను, పరిష్కరించాల్సిన సమస్యలను, వారికి గుర్తు చేస్తుందని చెప్పడంలో అతిశయోక్తి ఏమీ లేదు.

ఈ సంవత్సరము ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే క్యాంపెయిన్ థీమ్ inspire inclusion ఈ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడే వారిలో ముందు వరుసలో ఉండే వాళ్లలో అతి ముఖ్యులు డాక్టర్స్. ఊయల ఊపే చేయి ఊరికినే పాలించగలదు అంటారు...

### మనము ఒక డాక్టర్స్ లా కాకుండా లీడర్స్ లా ముందడుగు వేయాలి.

మనకున్న సమయంలో కొద్దిపాటి సమయాన్ని సోషల్ ఆక్టివిటీస్ కోసం వినియోగిద్దాం. మనం చేసే చిన్న సహాయం వల్ల ఈ ప్రపంచం ఏమీ మారిపోదు... కానీ మన సహాయం పొందిన వారి ప్రపంచం కచ్చితంగా మారుతుంది... అందులో మీ స్థానం ప్రత్యేకం గా ఉంటుంది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు గారు మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో మార్చి 11వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు మెడికల్ కాలేజ్ అభ్యున్నతికి కృషి చేసిన ప్రతి ఒక్కరిని అనగా మహిళా డాక్టర్ దగ్గర నుండి మహిళా శానిటేషన్ వర్కర్ వరకు ప్రతి ఒక్కరిని సన్మానించారు. సన్మాన గ్రహీతలు డాక్టర్ షారుణ్ సోనియా, డాక్టర్ శంషాద్ బేగం,డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, ప్రజా హాస్పిటల్ డాక్టర్ ప్రసూన, సిస్టర్స్ శాఖ నుండి శ్రీమతి పుష్పలత, శ్రీమతి.విజయమ్మ, గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి లలిత, ఏఎన్ఎం గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి యశోద, ఎఫ్ ఎన్ ఓ శ్రీమతి జ్యోతి, సెక్యూరిటీ స్టాఫ్ అంజలి, శానిటేషన్ వర్కర్ శ్రీమతి సుగుణమ్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమాబాయి డాక్టర్ విజయ్ కుమారి డాక్టర్ శారద డాక్టర్ సునీత డాక్టర్ నీలిమ డాక్టర్ సుమన గోపీచంద్ డాక్టర్ మల్లీశ్వరి డాక్టరు సుచిత్ర డాక్టరు షబానా డాక్టర్ రేణుక డాక్టర్ పద్మా బాయ్ డాక్టర్ శ్రావణి డాక్టర్ భవాని పార్వతి, డాక్టర్ నిహారిక డాక్టర్ మాధవిడాక్టరు సరళ డాక్టర్ సునీత డాక్టర్ ప్రశాంతి డాక్టర్ ప్రవీణ మరియు నర్సింగ్ సూపర్ ఇంటెండెంట్ శ్రీమతి రజిని మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మరియు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ స్టాఫ్ అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.









# డబ్బాలలో నీటి నిల్వ..

## – పక్షుల దాహం తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తూ....



మడకశిర మేజర్ న్యూస్ : బానుడి బగ బగలతో భరించలేని ఉక్కపోతతో జీవ రాసులు ఓ ప్రక్క విల విలాడుతుండగా మరో ప్రక్క దాహం కెకలతో అల్లాడిపోతు అలమటిస్తున్న విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. జనం జలం కోసం అష్టక ష్టాలు పడి తమ అవసరాలు తీర్చుకుం టునే నివాసాల్లో నీటి నిల్వలు చేసుకొని అతి కష్టంగానైన బతుకు బండి లాగించే సుకోని వెళ్తున్నారు. ఇదిలా వుండగా వర్షం ముఖం చాటేయడంతో అటవి ప్రాంతంలో నివాసముండే అటు వన్య ప్రాణులకు, ఇటు పక్షులకు నీరు నిల్వలు లేక విపత్కర పరిస్థితుల్లో జనావాసాల వైపు తప్పని పరిస్థితుల్లో పయనం సాగించి గొంతులు తడుపు కుంటు జీవనం సాగిస్తున్నా యి. పక్షుల ( క)న్నీటి అవస్థలను ఆలకించిన పట్టణానికి చెందిన వన్యప్రాణుల ప్రేమీకుడు పునీత్ మానవీతతో తన మిత్రుల సహకారంతో ప్లాస్టిక్ డబ్బాలను సేకరించి పక్షుల దాహం తీర్చేలా అనువుగా చేసి అడవిలో సంచరిస్తూ పక్షులకు త్రాగడానికి నీరుడబ్బా లో అందు బాటులో వుంచి గుంపుగా ఉన్నటువంటి చెట్ల దగ్గర పెట్టి దాహార్తి తీరుస్తు పలువురికి ఆదర్శంగా నిలిచి ప్రశంశలు అందుకుంటు న్నాడు.

# కాలిపోయిన కొర్ర, అనప పంటలు

## – బాధిత రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

ఓబుళదేవరచెరువు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇగనళూరుకు చెందిన షబరీష్ నాయుడుకు చెందిన కొర్ర, అనప పంటకు నిప్పు పెట్టడంతో అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు వాపోయాడు. ఈ విషయం తెలుసుకొన్న తెదేపా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ కాలిపోయిన పంటను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు రెండు లక్షల ఆస్తినష్టం జరిగినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకలు నిజాంవలీ, రమణ, ఆంజినాయుడు, హరిప్రసాద్ పాల్గొన్నారు

# కేజీబివిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

గాండ్లపెంట,మేజర్ న్యూస్:మండలంలోని కటారు పల్లి వద్ద ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ప్రవేశాలకు ఈనెల 12 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్లైన్లో దరఖా స్తులు స్వీకరించ నున్నట్లు ప్రిన్సిపాల్ దుర్గ తెలిపారు. 6వ తరగతి నుండి ఇంట ర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంఈసి గ్రూపులో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగినదని, అనాథ లు ,బడి బయ ట ఉన్న బాలికలు, డ్రాప్ అవుట్లు , తల్లి దండ్రులు లేని పిల్లలు, దారిద్ర రేఖకు దిగువన ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు వలస కార్మికుల పిల్లలు అర్హులని ఆమె తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడిన యోధుడు చంద్రబాబు

## – అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి

**అనంతపురము మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడిన అలుపెరుగని యోధుడు చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి తెలియజేశారు. అనంతపురం నగర శివారులోని పి వి కే కే కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శంఖారావం సభలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి అక్రమాలను ఇవ్వగలం పాదయాత్ర ద్వారా ఎండగట్టి ప్రజల్లో నూతన ఉత్తేజాన్ని యువనేత లోకేష్ నింపారని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి తెలుగుదేశం పార్టీకి యువనేత దశ దిశ కానున్నారని ఆయన తెలియజేశారు. ఫ్యాక్షన్ మనస్తత్వం కలిగిన జగన్ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. 2004లో వైఎస్ సీఎం అయ్యాక అనంతపురం జిల్లాలో అడుగడుగున నరమేధం జరిగిందన్నారు. గత ఐదేళ్లలో 151 మంది వైయస్సార్సీపి ఎమ్మెల్యేలు ఎంతమంది జగన్ అపాయింట్మెంట్ లభించిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో అరాచకం సృష్టిస్తున్నారన్నారు. తాము నిర్మించిన బ్రిడ్జికి జగనన్న భారతీయ అని నామకరణం చేసుకొని రిబ్బన్ కట్ చేసుకున్నారని ఎద్దేవా చేశారు.



# హరిజన హాస్టల్ స్థలాన్ని ఆన్‌లైన్‌లో పునరుద్ధరించాల్సిందే

## – కలెక్టరేట్ ఎదుట వంటావార్పు కార్యక్రమంలో దళిత సంఘాలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉరవకొండ పట్టణంలోని హరిజన స్థలాన్ని ఆన్‌లైన్ నుండి రెవిన్యూ అధికారులు తొలగించారని, వెంటనే ఆన్‌లైన్‌లో పునరుద్ధరించాలని గాంధీ హరిజన హాస్టల్ కమిటి ఆధ్వర్యంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం అనంత కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటి సభ్యులు యల్లన్న, ఎస్సీ,ఎస్టీ జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి, సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి, బికెఎస్ ఆనంద్, కెవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప, మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు దాతలు హరిజన హాస్టల్ కోసం ఇచ్చిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకోవాడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఆరేళ్లుగా జిల్లా అధికారులకు విన్నవిస్తున్నామని, ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు అనేక మార్లు ఈ విషయంపై విన్నవించామని, న్యాయం చేస్తామని కాలయాపన చేస్తున్నారు తప్ప న్యాయం జరగడం లేదన్నారు. హరిజన హాస్టల్ స్థలాన్ని ఆన్‌లైన్, వెబ్‌ల్యాండ్‌లో కూడా తొలగించారన్నారు. ఈ హాస్టల్లో ఎంతో మంది నిరుపేద దళితులు చదువుకుని నేడు ఉద్యోగులుగా మంచి స్థానాల్లో



ఉన్నారని తెలిపారు. హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించి ఆ స్థలంలో అంబేద్కర్ భవన్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ గేటు వద్ద స్పందన కార్యక్రమంలో ఇచ్చిన ఆర్జీలకు న్యాయం జరగకపోతే ఎందుకు స్పందన అని ఆర్జీలను ఎమ్మార్పీఎస్ నాయకులు తగలపెట్టారు. అనంతరం స్పందనలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులుబండారు కుళ్లాయప్ప, చిన్న అంజనయ్య, సుంకన్న,లాల్ ప్రసాద్, మినుగ గోపాల్, మంత్రి సుదర్శన్, ఎర్రిస్వామి, వన్నూరుస్వామి, మారెన్న, నాగేంద్ర, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తిదారులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

## – బీసీ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట చేతివృత్తిదారుల సమాఖ్య ధర్నా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా 56 కుల ,వృత్తుల కార్పొరేషన్లను ఏర్పాటు చేసి నయ పైసా నిధులు కేటాయించకుండా చేతి వృత్తి దారులను మోసం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని చేతి వృత్తిదారుల దారుల సమాఖ్య ఎపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామాంజనేయులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని బీసీ కార్పొరేషన్ ఎదుట చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యం లో జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి కె.రామాంజనేయులు మాట్లాడుతూ తన ప్రభుత్వం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకుకు అధికారంలోభాగం కల్పించి వృత్తిదారులను ఆదుకుంటామని 56కుల,వృత్తుల కార్పొరేషన్లకు చైర్మన్ లను, పాలకవర్గ సభ్యులను నియమించిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 4.1/2సంవత్సరాలు గడిచిపోయిన నయాపైసానిధులు కేటాయించకుండా ఉత్సవ విగ్రహాలుగా మార్చి పాలక వర్గాల కాల పరిమితి ముగిసిందన్నారు. గతంలో ఉన్న కార్పొరేషన్ లనునిర్వీర్యం చేసి వృత్తిదారుల గౌరవంతో జీవించడానికి సబ్సిడీరుణాలు అందజేసి ఆదుకోకుండా ,కేవలం కొద్ది మంది చేతి వృత్తిదారుల కు పదివేల రూపాయలు ఇచ్చి చేతులుదులుపుకొని ఓ గోరంగా మోసం చేశారని ,రాష్ట్రంలో భవిష్యత్తులో ఏర్పడే ఏ ప్రభుత్వమైనా రాష్ట్రంలో ఒక కోటి 30 లక్షల మంది 30రకాల చే తి వృత్తులతో జీవించే వృత్తిదారులను




ఆదుకునేందుకు జనాభా ప్రాతిపదికగా కేటాయించి చేతి వృత్తులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతి దారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి.లింగమయ్య, గొర్రెల,మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్లపోతులయ్య, రజక వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సి.నాగప్ప, జిల్లా గౌరవాధ్యక్షురాలు జిల్లా ఈశ్వరమ్మ, నగర ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శికార్యదర్శి నాగరాజు,అధ్యక్షులు కార్యదర్శులు టిసి భూషణం, వీరాంజనేయులు, నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు కార్యదర్శులు గోవిందరాజులు, నారప్ప,నారాయణ, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట సర్వే నెం. 41-1, 41-2, 41-3బిలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కేటాయించి ఇళ్ల స్థలాల్లో నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో డిఆర్వో రామకృష్ణరెడ్డి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కెబి మధుమాదిగ వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 278 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు 14 ఏళ్ల క్రితం ఇళ్ల పట్టాలు ఇచ్చారని, అయితే ఆర్థిక సమస్యలతో ఆలస్యమైందని, ప్రస్తుతం ఆ స్థలాల్లో నిర్మాణాలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యం.యస్‌పి వర్కింగ్ ప్రసిడెంట్ పప్పూరు ఆదినారాయణ,సీనియర్ నాయకులు కొత్తకోట ఎర్రిస్వా మి,కత్తుల కొండయ్య, పామిడి కుమార్,కళామండలి సి.యం. నరసింహులు, మల్లెల తిప్పన్న, యం.ఆర్.పి.యస్ జిల్లా ఉపాధ్యక్షులు మరెన్న, కుమార్రాజా, సోమశేఖర్, రెడ్డప్ప,నిషార్ అహమ్మద్,హెచ్ గంగాధర్, మాదిగ యల్లప్ప, బుడగ జంగా ల అంజి,మల్లి,పట్టాల పొందిన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : వచ్చే ఎన్నికల్లో టిడిపి,జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి, ప్రజలకు న్యాయం జరుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండల పరిధిలోని పి.యాలేరు గ్రామంలో బాబు షూరీటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి టిడిపి నాయకులు కార్యకర్తలకు తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల ఇన్చార్జ్ బాలాజీ, ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి బండి పరశురాం, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, సిద్ధలాంపురం సర్పంచి రమేష్ నాయుడు, మాజీ కన్వీనర్లు మనోరంజని, కృష్ణవె ాహన్ చౌదరి వెంకటనారాయణ, సూర్యనారాయణ ,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గుజ్జల వెంకటేష్ ,రాప్తాడు నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు రాజా రమేష్ ,నియోజకవర్గం బెస్త తిమ్మరా యుడు, అధికార ప్రతినిధి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయి బ్రాహ్మల ,ఆనంద్ యాలేరు గ్రామ కమిటీ అధ్యక్షుడు రవితేజ రెడ్డి, పాల్గొన్నారు.



# జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 45వ సర్వసభ్య సమావేశము సోమవారం నగరంలోని కింగ్ ఆఫ్ కింగ్స్ చర్చ్‌లో జిల్లా అధ్యక్షులు రెవ. రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. జాయింట్ సెక్రెటరీ పాస్టర్ మనష్షే కార్యక్రమం నడిపించిగా, పాస్టర్ .జి.ఆర్.ఆనంద్ ప్రార్థనతో ప్రారంభించారు.సభ్యులైన దైవజనులు పాటలు పాడి దేవుని స్తుతించిరి. బ్రదర్. యేసు రాజు, కింగ్ ఆఫ్ కింగ్స్ చర్చ్, ఆరాధన జరిగించగా ముఖ్య ప్రసంగీకులు: పాస్టర్. టైటస్ బాబు సీయోను హెూలీ మినిస్ట్రీస్,అమలాపురం కోనసీమ జిల్లా వ్యాక్యోపదేశం చేశారు. మొదట "దాసుని పరిచర్య యజమానుడు చెప్పినంత వరకే తన పరిధిలోనే పరిచర్య చేయునని తెలిపారు.రెండవది స్నేహితుడైతే తన స్నేహితుని కోరిక మేరకు పరిచర్య చేయునని తెలిపారు., కుమారుడైతే తండ్రి చిత్తమును, ఇష్టమును నెరవేర్చేవాడిగా ఉంటాడని, అలాంటి పరిచర్య చేయాలని తెలిపారు. నూతనంగా జిల్లా డిస్టిక్ మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించి రామ సుబ్బారెడ్డిని అసోసియేషన్ శాలువాతో సత్కరించి జిల్లాకు ఆహ్వానం పలికారు.



అసోసియేషన్ సభ్యులైన అర్హులై ఎన్నిక చేయబడిన 13 మంది దైవజనులకు "చేయూతగా" ఒక్కొక్కరికి గౌరవ వేతనము రూ.1000 గౌరవ అధ్యక్షులు రెవ. డాక్టర్ బందెల రాజు, ముఖ్య అతిధులు చేతుల మీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు. పాస్టర్. పి. మార్క్, కార్యదర్శి పాస్టర్.జి.ఆర్.ఆనంద్, జాయింట్ కార్యదర్శి రెవ.వి. మనష్షే,ట్రెజరర్. పాస్టర్ .కె. జీవన్ బాబు, సభ్యులు పాస్టర్. ఎం.రూఫస్, గౌరవ సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్, పాస్టర్. జీవ ప్రకాష్, పాల్గొన్నారు.

## జగనన్న ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధిలోని ఊరు చింతల గ్రామంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సోమవారం పర్యటించారు. గ్రామంలో వైఎస్ఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న నవరత్నాలు భాగంగా నూతనంగా నిర్మించిన జగనన్న ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ది దారులకు ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సగటు ప్రజలకు కనీస అవసరాలలో ముఖ్యమైనది, పేదవాళ్ళకు కల లాంటిది ఇళ్ళు. అలాంటి ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాలతో సహా అర్హులైన వారికి అందించడం కేవలం ప్రజా సమస్యలపై, ప్రజా సంక్షేమం పై చిత్తశుద్ధి ఉన్న నాయకుడి వల్లే అవుతుందని, అలాంటి నాయకుడే మన జగనన్న అని కొనియాడారు. ప్రజలందరూ వాస్తవా లను గ్రహించి రానున్న రోజుల్లో మరొక్కమారు జగనన్నను ముఖ్య



మంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యం.పి. టి.సిలు, వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్లు, వై.యస్.ఆర్.సి.పి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండలం స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# యాడికిలో టిడిపికి పెరుగుతున్న ఆదరణ

### – యువతలో ఉత్సాహం... జేసీలో మార్పు మనవాడంటూ దగ్గరికి..

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండల కేంద్రంలో రోజురోజుకు రాజకీయ వేడి పెరిగిపోతుంది. పోటాపోటీగా ప్రచారాలను సాధిం చడమే కాక తమదైన శైలిలో ప్రజలకు మరిత చేరువ అవుతున్నారు. ఇందులో టిడిపి పార్టీ ముందుందని చెప్పుకోవచ్చు. రోజురోజుకు మండల కేంద్రంలో టిడిపి ప్రజల్లో ఆదర అభిమానం పొందుతున్నట్లు తెలుస్తుంది. ఇందుకు కొందరు వైసిపి నాయకులు కూడా టిడిపి పార్టీ వైపు చూపులు చూస్తున్నారు. టిడిపి పార్టీలో చేరితే భవిష్యత్తు బాగుంటుందని కొందరు బహిరంగంగా చెప్పుకుంటున్నారు ఏదేమైనా సోమవారం తాడిపత్రి పట్టణంలో జరిగిన లోకేష్ తలపెట్టిన శంఖారావం కార్యక్రమానికి మండల కేంద్రంలోని యువత ఇంత ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. మనలో వైసిపి నాయకులు కొందరు పార్టీ చేరడానికి సిద్ధపడటానికి ఉండడం యువకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో జేసీ అస్మిత్ రెడ్డిని అధిక మెజార్టీ గెలిపించుకోవడానికి యువత నడుం బిగించిందని సోమవారం శంఖారావానికి తరలివెళ్లిన యువకులను చూస్తే తెలుస్తుంది. ముఖ్యంగా గతంలో జెసి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు కొద్దిపాటి దూరంగా ఉండడం వారిలో నిరుత్సాహం లేకపోలేదు. ప్రస్తుత తాడిపత్రి టిడిపి టికెట్ జెసి అస్మిత రెడ్డికి అధిష్టానం ఆమోదం తెలపడంతో యాడికి కార్యకర్తల్లో మరింత ఉత్సాహం మొదలైంది. గతంలో జేసీ ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు కొద్దిపాటిక దూరంగా ఉన్న తనయుడు అస్మిత్ మాత్రం తన మన అంటూ కలుపుకోలుగా కార్యకర్తల్లో మమేకం కావడం విశేషం. అంతేకాక ప్రచారంలో పలకరింపులు ఆయన కార్యకర్తల్లో నింపుతున్న ఉత్సాహం అంతా ఇంతా కాదు ఏదేమైనా వచ్చే ఎన్నికల్లో నేను వైసీపీపై గెలుపు సాధించడం ఖాయమని అస్మితి చెప్పడం ముందే కార్యకర్తలు బహిరంగంగా చెబుతుండడం విశేషం. గతంలో జరిగిన ఎన్నికల్లో జేసి కొద్దిపాటి దూకుడు వల్ల పార్టీకి నష్టం జరిగిందని



చెప్పవచ్చు. అయితే ఆయనలో మార్పు వచ్చిందని కార్యకర్తలకు సన్నిహితము ఉండడం మరొక విశేషం తన మన అంటూ జేసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి నాయకుల కన్నా యాడికి ప్రజలపై కార్యకర్తల పై చూపిస్తున్న ఆదరభిమానం అంతా కాదు మనవాడు తనవాడు అంటూ కలుపుకోలుగా కార్యకర్తలకు మరింత చెరువుగ అవడం కార్యకర్తల ఆనందానికి అవుదులేవు. రోజురోజుకు మండల కేంద్రంలో టిడిపికి ఆదరాభిమానాలు ఎక్కువ అవుతున్నాయని చెప్పుకోవచ్చు ఒకపక్క అందరూ వైసీపీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే పై కోల్డ్ వార్ ఉండడంతో కొంతమంది కార్యకర్తలు కిందిస్థాయి నాయకులు ఆయన నిర్వహిస్తున్న కార్యక్రమాలకి దూరంగా ఉండడం టిడిపి కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. ఏదేమైనా జరిగే ఎన్నికల్లో ప్రజానాడి ఎలా ఉంటుందో వేచి చూడాలి సోమవారం తాడిపత్రిలో శంఖారావానికి భారీ ఎత్తున టిడిపి నాయకులు కాంట్రాక్టర్ గోపాల్ రెడ్డి, రుద్రమ నాయుడు, నారాయణస్వామి, నీలకంఠ దడియాల ఆది, వెలుగుల ఆదినారాయణ, కోలా రామాంజ నేయులు, శేఖర్ రాజు, ఒడ్డెర్ల సంఘం అధ్యక్షుడు శేఖర్, గన్నె రమేష్, గన్నే శివ, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో తృతీయ బహుమతి సాధించిన శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి



పరిగి, మేజర్ న్యూస్ : విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీల్లో సోమందేపల్లీ గ్రామంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న బి సాయి గిరిధర్ కుమారుడు బి స్కందన్ గౌతం తృతీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ వనజా వాణి, ఉపాధ్యాయ బృందం, మరియు, తల్లి తండ్రులు సాయి గిరిధర్, నాగజ్యోతి లు చాలా సంతోషించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ర్యాలీగా వెళ్లి శుభాకాంక్షలు తెలియచేశారు.

## సకాలంలో అర్జీలను పరిష్కరించాలి : డిఆర్ఓ

అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమ వారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి అర్జీలను స్వీకరిం చారు.ప్రజల నుంచి అర్జీలను



స్వీకరించే కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, ఆర్డీఓ జి.వెంకటేష్, వ్యవసాయ శాఖ జెడి ఉమామ హేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 255 అర్జీలను జాయింట్ కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ అర్జీలను సకాలంలో పరిష్కరిం చాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా గడువులోపు అర్జీల పరిష్కారం చేయాలని, నాణ్యతగా అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. ప్రతినిత్యం మానిటర్ చేస్తూ అర్జీలకు పరిష్కారం చూపించడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్లను కోర్టుకు సమర్పించాలని మేనేజర్‌కు సిపిఎం వినతి



కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల బాండ్ల వివరా లను కోర్టుకు సమర్పించాలని కోరుతూ సోమ వారంకదిరి మెయిన్ స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కి సిపిఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసు కువచ్చిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాం గ విరుద్ధమని పేర్కొం టూ సుప్రీంకోర్టు రద్దు చేసిందన్నారు. ఎన్ని కల బాండ్ల వివరాలను కోర్టుకు సమర్పించా లని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఎస్ బి ఐ మీద ఒత్తిడి తీసు కువచ్చి వివరాలు ఇవ్వకుండా కాలయా పన పూనుకుంద న్నారు. అందుకనే ఎస్బిఐ సంస్థ సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలను అందించాలని, వాటిని బహిర్గతం చేయాలని సిపిఎం డిమాండ్ డిమాండ్ చేస్తోందన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బడా. సుబ్బిరెడ్డి, పట్టణ కార్యదర్శి జి. ఎల్. నరసింహులు, జిల్లా కమిటీ సభ్యులు లక్ష్మీ నారాయణ, నాయ కులు జగన్, రామ్మో హన్, ముస్తాక్, తిరు పాల్, క్రిష్ణ నాయక్ తదితరులు పాల్గొ న్నారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు ని ఐసీడీఎస్ అనంతపురం రూరల్ సీడీపీఒ ధనలక్ష్మి తెలిపారు . సోమవారం రూరల్ పరిధిలోని ఏ నారాయణపురం , సోమనాథనగర్ అంగన్ వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీడీపీఓ ధనలక్ష్మి హాజరై పోషణ పక్షోత్సవాల ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది , పిల్లల తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు . పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెంపొం దిస్తామని , ఆటపాటలతో కూడిన విద్యనందిస్తామని తెలిపారు . మినుములు , రాగి , జొన్న , కొర్రలు , ఊదలు , అందు కొర్రలు తదితర సిరిధాన్యాలను ఆహారంగా తీసు కోవడం ద్వా రా రక్తహీనతను అధిగమించవచ్చని , రోగ ఆరోధక శక్తిని పెంపొందించుకో వచ్చని సీడీపీఓ తెలియజేశారు. వైఎస్ఆర్ కిట్ల కింద అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యకరంగా జీవించడానికి ఇవి ఎంతగానో ఉపయోగప డతాయన్నారు . కార్యక్రమంలో సూపర్ వైజర్ జయశ్రీ , అంగన్వాడీ వర్కర్లు కాసుంచాను , సీతమ్మ , మహబూబీబీ , చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## కూడేరులో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు కూడేరు మండల కేంద్రంలో ఈరోజు కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కూడేరు యు.పి.ఎస్ సి.ఐ శివరాముడు ఆధ్వర్యంలో ప్రధాన రహదారులలో , ముఖ్యమైన కాలనీల గుండా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. కూడేరు యు.పి.ఎస్ సిబ్బంది , కేంద్ర సాయుధ బలగాలు ఈ కవాతులో పాల్గొన్నారు.

## నేడు సొల్లాపురంలో ఇంటింటికి మెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమం నేడు మంగళవారం సొల్లాపురం గ్రామంలో నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని కనేకల్ వైఎస్ఆర్సిపి టౌన్ కన్వర్ కేశవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టౌన్ కానీ కేశవరెడ్డి మాట్లాడుతూ సొల్లాపురం గ్రామంలో ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమ లో మాజీ ఏపీఐఐసీ చైర్మన్ రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి తనయుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొంటారు అన్నారు. కావున మండలంలో వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జెడ్పిటిసి, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ, సర్పంచులు వైస్ సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు, గృహ రథసారథులు, వార్డ్ మెంబర్లు జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్లు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి చేశారు.

## సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో టిడిపి గెలుపు బాట

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నరసాపురం, నరసాపురం గొల్లల దొడ్డి, మరియు యలగలవంక గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చిన్న కుమారుడు విజయ సింహ అలాగే యలగలవంక గ్రామంలో పెద్ద కుమారుడు విక్రమ సింహ ఆయా గ్రామాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నరసాపురం గ్రామంలో నాయకులు, కార్యకర్తలు విజయ సింహకు అలాగే యలగల వంక గ్రామంలో విక్రమ సింహకు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాయకులు మండల కన్వీనర్ ప్రసాద్, జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, నరిగన్న, దుద్దేకుంట తిమ్మప్ప, తగ్గుపర్తి రాధాకృష్ణ, విరుపాపల్లి రాధాకృష్ణ,యలగల వంక సురేష్, రామ్మోహన్ చౌదరి, త్రివేది నాయుడు మరియు కార్యకర్తలతో కలిసి గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాయకులు ప్రతి ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిస్తే టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 1,22,000 రూపాయలు అందిస్తామన్నారు. అందులో భాగంగా మహాశక్తి పథకం ద్వారా తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది చదువుకునే విద్యార్థులు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి 15000 రూపాయలు, ఆడబిడ్డ నిధి నుంచి 18 నిండిన ప్రతి స్త్రీకి 1500 రూపాయలు, దీపం పేరుతో ప్రతి



ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, యువ గళం పథకం ద్వారా 20లక్షల యువతకు ఉపాధి, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేల ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు, వైయస్సార్సీపీ ప్రభుత్వంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిక ధరలతో పేదల పడుతున్న కష్టాలను తెలుసుకొని టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరలు తగ్గిస్తామని, ప్రజలు పడుతున్న కష్టాలను తీరుస్తామన్నారు. కావున టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్ ను ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించాలని బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రం అందజేస్తూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సునీల్, అశోక్, వెంకటేశులు, రమేష్, నాగరాజు, చిన్నపల్లి, హనుమంతరాయుడు, వేదమూర్తి, నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్ల వివరాలను తక్షణమే వెల్లడించాలి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేసేందుకు గడువును మరింత కాలం పొడిగించాలంటూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేయడం అనైతిక చర్య అని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి తెలిపారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంకు వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడించడంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ సిపిఎం దేశ వ్యాప్త ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు మధుసూదన్ తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎవరినో రక్షించడానికి చేస్తున్న ప్రయత్నం లాగా కనిపిస్తుందని వారు తెలిపారు. ఏ పార్టీకి ఎవరు ఎంత మొత్తం విరాళాలు ఇచ్చారన్న వివరాలు వెల్లడించేందుకు జూన్ 30 వరకు గడువు ఇవ్వాలని ఎస్బిఐ కోరుతోందని, వివరాల సేకరణకు సమయం పడుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని దుయ్యబట్టారు. ఏప్రిల్ మే నెలలో లోక్సభ ఎన్నికలు పెట్టుకుని జూన్ ఆఖరు వరకు గడువు కోరడం వెనుక అందులో దాగివున్న ఆంతర్యాల మర్మం తేటతెల్లమవుతుందని ఆరోపించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రభుత్వాన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు స్పష్టమవుతుందని తెలిపారు. చివరి రోజు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం ఉన్నత న్యాయస్థానాన్ని అగౌరవ పరచడమేనని



విమర్శించారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తమ కార్యకలాపాలు అన్నింటిని డిజిటలైజేషన్ చేసిన ఎస్బిఐ సుప్రీంకోర్టు అడిగిన సమాచారాన్ని మూడు వారాల్లో ఇవ్వలేమని చెప్పడం అంతుచిక్కని చర్యగా పేర్కొన్నారు. కోర్టు అడిగిన సమాచారాన్ని బయటకు ఇవ్వడం ద్వారా కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి, దానికి అండగా నిలిచి అక్రమంగా వేలకోట్ల విరాళాలు ఇచ్చిన కొన్ని కార్పొరేట్ కంపెనీలకు ఉన్న బంధం బయటికి వస్తుందని ఉద్దేశంతో ఈ సమాచారాన్ని బహిర్గతం కాకుండా కొన్ని బలమైన శక్తులు అడ్డుకుంటున్నాయి అని చెప్పేందుకు బలాన్ని చేకూర్చుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, సిపిఎం నాయకులు మురళి, వీరాంజనేయులు, రవికుమార్, వెంకటేశులు, రామాంజనేయులు నాయక్, సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.